## అధ్యాయము 9

# బాధ్యతా యుతమైన దాసత్వము

విగ్రహాలకర్పించబడిన మాంసమును తినే ఆచారమును పాటించుట తప్పులేదని నిరూపించ కొరింథీయులు రెండు విధానాలు ఉపయోగించారు. మొదటిగా, వారు దీనిని సమర్ధించుటకు జ్ఞానమును ఆశ్రయించు చున్నారు. విగ్రహారాధనకు ముఖ్యంగా కావలసింది ఉద్దేశం అని వారు చెప్పారు. విగ్రహారాధన చేయాలంటే తాను ఆరాధించేది ఉనికలో ఉంది అని ఆరాధికుడు నమ్మాలని వారు భావించారు. విగ్రహారాధన అనేది మనస్సుకు సంబంధించినదే తప్ప శరీర కార్యము కాదని వారు వాదించారు.

రెండవది, పౌలును ప్రశ్నించే వారు విగ్రహాలయమందు విగ్రహాల కర్పింపబడిన మాంసమును తినడాన్ని నిషేధించడమంటే వారి స్వాతంత్ర్యముపై అనవసరమైన ఆంక్షలు విధించడమేనని అన్నారు. క్రైస్తవ విలువ జాబితాలో స్వాతంత్ర్యము ఉన్నతమైనది. పాపులతో కలిసి భోజనం చేసే తన స్వాతంత్ర్యం విషయముపై యేసు పరిసయ్యులను ఎదుర్కొన్నాడు (మత్తయి 9:10-13). పేతురు "సున్నతిపొందని" వారితో (అపొ. 11:3) యోరూషలేములో భోజనం చేస్తున్నప్పుడు యూదా క్రైస్తవులు విమర్శించగా తన్నుతాను కాపాడుకొనుటకు వాదించినాడు. ధర్మశాస్త్ర సంబంధమైన ఆచారాల నుండి క్రైస్తవులు విడుదల పొందియున్నారని పౌలు నొక్కి చెప్పాడు (గలతీ. 5:1). విగ్రహాలయమందు అన్యదేవుళ్ళ ఆచారాలలో పాల్గొనే కొరింథు సహోదరులు విగ్రహారాధన యొక్క ప్రమాదం నుండి మేము విడుదల పొందియున్నాము. ఎందుకనగా అబద్ద దేవుళ్ళు అసలు లేరు అని మాకు తెలుసు అని వాదించినారు. విగ్రహారాధనను వారు నిర్వచించిన దానికి భిన్నంగా నిర్వచించినవారు వారి స్వాతంత్ర్యమునకు ఆంక్షలు విధించలేరు.

విగ్రహారాధనకు తన విమర్శకుల నిర్వచనాన్ని తిరస్కరించడం ద్వారా పౌలు మొదటి వాదనతో వ్యవహరించాడు. ఎలాంటి జ్ఞానమూ, స్పష్టమైన దానిని రద్దుచేయదు అని అతను చెప్పాడు. ఒక వ్యక్తి విగ్రహారాధన స్థలమునకు వచ్చి, యాజకుడు దేవునికి (god) జంతువును బలి అర్పించడము చూచి, విగ్రహాల భోజనపు బల్ల యొద్ద ఆరాధికులతో కలిసి కూర్చొని వారితో కలిసి భోజనం చేసినట్లైతే దానిని ఏమంటారు. విగ్రహారాధన గదా. ఎలాంటి మానసిక పరిస్థితి లేదా నిర్వచనేము దానిని మార్చదు. ఒకడు శరీరముతో చేసిన దానిని ఒక వ్యక్తిగా మొత్తంగా చేసినట్లే. పౌలు వాదన అర్ధాన్ని చూపింది. మొదటినుంచీ, తాను బోధించిన దానితో అది స్థిరంగా ఉంది. క్రైస్తవులు కడుగబడి పరిశుద్ధ పరచపడినారని అపొస్తలుడు ముందుగానే గమనించాడు. మీ శరీరములు, క్రీస్తు అవయవములని అతడు వాదించినాడు. జారత్వమును గూర్చిన

పునః నిర్వచనం లేనందున, జ్ఞానమును ఆశ్రయించుటలేదు, ఆత్మ మరియు శరీరము కలిసివుండే ప్రసక్తి లేదు, వ్యభిచారము చేయువాడు వ్యభిచారిణితో తన అవయవములను కలుపుచున్నాడని తీర్పుపొందియున్నాడు గదా (6:11-15). కాబట్టి జ్ఞానమును ఆశ్రయించి చెప్పుకోవలసినదేమి లేదు. మానసికంగా కలిగిన అభిప్రాయాలను చెప్పవలసిన అవసరం లేదు. అవేవి విగ్రహారాధనను దాని నిజస్వరూపం నుండి మార్చలేవు. ఒక వ్యక్తి విగ్రహారాధికులతో కూర్చొని వారు చేసిందల్లా చేస్తుంటే అతడు వారితో పాటు ఆరాధించుచున్నట్లే. అతడు ఏకైక సత్యదేవుని సార్వభౌమాధికార మహిమను విగ్రహానికి పంచాడు. మనస్సులో స్థిరపరుచు కొన్న దానిని బట్టియే ప్రవర్తనను సమర్థించుకొనుట చట్టాల నుండి మినహా యింపులు కోరడం (antinomianism) అవుతుంది. అలాంటి సందర్భములో, ఏదీ ఏదీ చట్టవిరుద్ధం కాదు.

విగ్రహాలయమందు భోజనము చేయుట ద్వారా కలిగే మేలులు అలాగే కొనసాగించాలని కోరేవారు తమ స్వాతంత్ర్యముపై గల ఆంక్షలను అభ్యంతర పరచారు. దేవుడు ఆశించినట్లుగా ఆమోదయోగ్యమైన మరియు ఆమోదముకాని ప్రవర్తనను కలిగియుండటానికి క్రైస్తవ స్వాతంత్ర్యము యోగ్యమైనదని అపొస్తలుడు వివరించినాడు. ఒకని ప్రవర్తన సంఘము - విశ్వాసుల సమూహము - సమాధానమును మరియు ఆత్మీయ సజీవత్వము బెదిరించునపుడు - అది తప్పు అవుతుంది. తోటి విశ్వాసిపై (6:7) చట్టపరంగా వ్యాజ్యమాడుటకంటె తన్నుతాను తప్పు చేయునట్లు అనుమతించినపుడు ఒక క్రైస్తవుడు బాగానే చేసాడని అతడు యింతకు ముందే వాదించినాడు. విగ్రహాలయమందు కూర్చుండుట బలహీన సహోదరులకు అభ్యంతరము అవుతుందని పౌలు గ్రహించినపుడు, ఒకడు దానిని ఎలా సమర్ధించ ప్రయత్నించినా, ఆ ఆచరణే తప్పు. జ్ఞానము గూర్చి తన విరోధులు చెప్పేది సరి అయినప్పటికీ ఆత్మీయ పరిపూర్ణత కొదువైయున్న క్రైస్తవ సహోదర, సహోదరీల విశ్వాసమును తక్కువగా అంచనావేయుటను క్రైస్తవ స్వాతంత్ర్యము సమర్థించదు.

## పౌలు యొక్క అపొస్తలత్వపు అధికారాలు (9:1, 2)

**[1]నేను స్వతంత్రుడను కానా? నేను అపొస్తలుడను కానా? మన ప్రభువైన యేసును నేను చూడలేదా? [2]ప్రభువు నందు నా పనికి ఫలము మీరు కారా? ఇతరులకు నేను అపొస్తలడను కాకపోయినను మీ మట్టుకైనను అపొస్తలుడనై యున్నాను. ప్రభువు నందు నా అపొస్తలత్వమునకు ముద్రగా ఉన్నవారు మీరే కారా?**

**వచనములు 1, 2.** నేను **స్వతంత్రుడను కానా? నేను అపొస్తలడను కానా? మన ప్రభువైన యేసును నేను చూడలేదా?** మరియు ప్రభువు నందు నా పనికి ఫలము మీరు కారా? అని విగ్రహారాధనకు చెందిన ప్రశ్నకు సంబంధము వెంటనే స్పష్టతనివ్వదు. ఇక్కడున్న విషయము చాలా ప్రాముఖ్యమైనది. 7వ అధ్యాయములో కొరింథీ సంఘము తనకు పంపిన ప్రశ్నలకు సమాధానం యివ్వడానికి అరంభించాడు. 8:1లో విగ్రహారాధనకు సంబంధించిన "వాటి విషయము" ప్రశ్నల పరంపరను పరిచయం

చేసింది. మొదటిలోనే 9 నుండి 11 వరకు గల అధ్యాయములో కొరింథీయులు అడిగిన ప్రశ్నలను దాటవేసినట్లు కన్పిస్తుంది. అయితే చాలా దగ్గరగా పరిశీలించగా ఏది ఏమైనప్పటికి అపొస్తలుడు విషయాన్ని మార్చినట్లు తెలుస్తుంది. అయితే *వారి స్వాతంత్ర్యమును గూర్చిన సంబంధాలను వారి ప్రభావాల గూర్చిన సంబంధాలుగా మార్చుటకు తన పాఠకులుకు బోధించుటకు తన స్వంత మాదిరిని చూపుతున్నాడు.* అతడు తరచుగా చేసినట్లు అపొస్తలుడు తన్నుతాను మాదిరిగా అప్పగించుకున్నాడు. దేవుని పట్ల కొరింథీయులు కనుగొన్న నూతన భక్తి విగ్రహాలయమందు మాంసమును తినుటలో తమకు గల స్వాతంత్ర్యమునకు ఆంక్ష విధిస్తే పౌలు తనపై తాను విధించుకున్న ఆంక్షకన్నా అది అంత ఆంక్ష కానే కాదు. క్రీస్తు పోలి మాదిరికరమైన జీవితమును చూపిస్తూ పౌలు బోధించినారు.

9:1లో సమాధానము “అవును” అని చెప్పవలసిన కొన్ని వేదాంత ప్రశ్నలను పౌలు అడిగినాడు. అవును, అతనికి స్వాతంత్ర్యము ఉంది. అతడు ఒక అపొస్తలుడే అయ్యుండవచ్చును. అతడు నిజముగానే ప్రభువైన యేసును చూసాడు. అవును, ప్రభువునందలి అతని పనికి కొరింథీయులే రుజువునైయున్నారు. పౌలు స్వతంత్రుడైనప్పటికీ, అతడు ప్రభువును చూచినప్పటికీ, ప్రభువు నందలి అతని పనికి ముఖ్యముగా చెప్పబడే దానికి లోబడినప్పటికీ: అతని మిషన్ సేవాబాధ్యత, ఆధిపత్యము మరియు అపొస్తలత్వ ఆధిక్యతతో ఆవరించియుంది. అతడు అపొస్తలుడైనప్పటికీ, కొరింథీయుల నిమిత్తం మరియు అతడు యేసును ప్రభువుగా సేవిస్తున్నందువలన అతడు తన హక్కుల బదులుగా శ్రమను సహించడాన్ని పౌలు ఎంచుకున్నాడు. మాకు స్వాతంత్ర్యము వుంది గనుక విగ్రహాలయమందు మాంసము తింటాము అని గట్టిగా చెప్పేవారికి పౌలు సవాలు వేసాడు. ఎందుకనగా, వారు స్వేచ్ఛగా ఉన్నారు కాబట్టి, పౌలు తన స్వంత స్వాతంత్ర్యమును నొక్కి చెప్పిన విధానముగా వారు ఆలోచించుట మంచిది. క్రీస్తు రాజ్యము కొరకు వారు తమ నిర్ధిష్టమైన అధికారాలను వదులుకోవాలని అడగడంలో, తాను పాటిస్తున్నవాటిని వారు అనుసరించాలని అతడు వారిని వేడుకున్నాడు.

ప్రభువును చూసినందువలన కలిగిన అపొస్తలత్వమును గురించి పౌలు ప్రశ్నిస్తున్నాడు. ఆ అపొస్తలత్వమును గూర్చిన పౌలు అవగాహన ప్రభువును చూచుట యొక్క అవశ్యకత పై ఆధారపడియుందని ఈ ప్రశ్నల క్రమము నిరూపించుతుంది. అతను పునరుత్థానం చెందిన ప్రభువుకు వ్యక్తిగత సాక్ష్యమివ్వగలడు అనేది అపొస్తలత్వమునకు (అపోస్టోలిక్ కార్యాలయం) అవసరము (అపొ. 1:21, 22). యేసుని పునరుత్థాన ప్రత్యక్షతలను పౌలు మరలా వివరించి చెప్పినపుడు, “అతడు అందరికి కడపట . . . నాకును కనబడెను” (1 కొరింథీ. 15:8) అని ధైర్యముగా చెప్పగలిగినాడు. దమస్కులో పౌలుకు కలిగిన క్రీస్తు ప్రత్యక్షత కేఫాకును మరియు ఐదువందల మందికిని కలిగిన ప్రత్యక్షతకు సమానమైనది. యెరూషలేమునందున్న అపొస్తలులవలె తాను అపొస్తలుడని చెప్పుకొనుట అది అధికారంతో కూడినది (2 కొరింథీ. 11:5; గలతీ. 1:15, 16).

కొరింథులోని సంఘముతో అపొస్తలుని సంబంధము విషయంలో అతని

అధికారము గొప్ప సవాలును ఎదుర్కొంటున్నట్లు కన్పించదు. అతని సలహా కోరుచు సంఘము అతనికి రాసిన లేఖలోని సత్యమేమనగా అది అతని అధికారము పట్ల సంఘము యొక్క గౌరవమును సూచిస్తుంది (7:1). 9:1లోని నాలుగు అలంకారిక ప్రశ్నలకు పౌలు సమాధానాలు ఆశించానాడు. తనకు అర్థమైనట్లుగా వారికి కూడా స్పష్టమవ్వాలని ఆశించాడు. ఫలితంగా, పౌలు స్వతంత్రుడు, అతడు అపొస్తలుడు, అతడు ప్రభువును చూచియున్నాడు మరియు కొరింథీయులు అతని పనికి ఫలమైయున్నారు. పౌలు కొరింథీయులకు వ్రాసిన రెండవ పత్రికను వ్రాసే సమయంలో అతని అపొస్తలత్వము తీవ్ర దాడికి గురైంది (2 కొరింథీ. 11: 22-29) కాని అతడు 1 కొరింథీయులకు వ్రాసినపుడు తన అపొస్తలత్వము కొరకైన సమ్మతిని కొరింథీయుల యొద్ద పొందగలిగినాడు.

ఈ మధ్యనే ఏర్పడిన సంఘములోని పరిస్థితులు త్వరగా మారిపోయినవి అని రెండవ కొరింథీయులకు విశేషపరుస్తుంది. 1 కొరింథీయులకు వ్రాసిన తరువాత కొరింథులో క్రొత్త బోధకులు కన్పించారు. బహుశా వారు యెరూషలేము నండి పంపబడి ఉంటారు. వీరు పౌలు అధికారం యెరూషలేములో వున్న అపొస్తలుల అధికారము వంటిది కాదు అని చెప్పారు. అబద్ధ అపొస్తలుల బోధను సులభముగా చేర్చుకోన్నందువలన పౌలు అసహ్యపడినాడు లేదా బాధపడినాడు. అపొస్తలులు అని పిలువబడుచున్న వీరికి అనుకూలముగా పౌలు అధికారమును విడిచిపెట్టునట్లుగా చేయుటకు సంఘములోని గణనీయమైన సంఖ్యలో సిద్ధపడినారు. అయితే 2 కొరింథీ. 10-13 అధ్యాయాలలో కన్పించే పౌలు యొక్క రక్షణార్థమైనవి ఏవీ 1 కొరింథీలో. కన్పించవు.

పౌలు మాటలు అతని అపొస్తలత్వమును గురించి సవాలు చేసినట్లు లేదు. David E. Garland దీనిని గమనించినాడు:

> . . . రహస్యముగా సమాజంలో ప్రవేశించి తనను గురించి అనుమానమనే విషబీజాలు నాటిన వారిని పౌలు తన మనస్సులో ఉంచుకొనియున్నట్టయితే, వారికి తాను తరుచుగా τινες అనే పదమును (*tines*, కొందరు; రోమా. 3:8; 16:17-18, 2 కొరింథీ. 3:1, గలతీ. 1:7) ఉపయోగించేవాడు.[1]

అతని అపొస్తలత్వమును సవాలు చేసేవారు కొరింథులో ఎవరు లేరు. ఇతరులకు అపొస్తలుడను కాకపోయినను మీ మట్టుకైనను అపొస్తలుడనైయున్నాను అని అతడు అన్నాడు.

సంఘ నాయకునిగా పౌలు విజయము అతని గొప్ప సున్నితత్వముచే వృద్ధి చెందినది. అతడు కొరింథులోని సహోదరులపట్ల యథార్థమైన అనురాగమును కలిగియున్నాడు. వారు కూడా అతని పట్ల అలాగే ఉన్నారు. వారి మధ్యగల మంచి పేరు, సంబంధము 9:2లో స్పష్టమైంది. పౌలు వారిమధ్య అపొస్తలత్వమునకు ముద్రను ఫలించెననే ఆలోచన అపొస్తలుడు మరియు సంఘ సభ్యుల మధ్య సంతోషము నిచ్చింది (2 కొరింథీ. 3:2 చూడుము) క్రీస్తు నందలి వారి నీరీక్షణ పౌలు అధికారమునకు సాక్ష్యముగా ఉంది.

## పౌలు యొక్క వ్యక్తిగత హక్కులు (9:3-7)

**[3]నన్ను విమర్శించు వారికి నేను చెప్పు సమాధానమిదే. [4]తినుటకు త్రాగుటకును మాకు అధికారము లేదా? [5]తక్కిన అపొస్తలుల వలెను, ప్రభువు యొక్క సహోదరుల వలెను, కేఫావలెను విశ్వాసురాలైన భార్యను వెంటబెట్టుకొని తిరుగుటకు మాకు అధికారము లేదా? [6]మరియు పనిచేయకుండుటకు నేనును బర్నబాయి మాత్రమే అధికారమును లేని వారమా? [7]ఎవడైనను తన సొంత ఖర్చు పెట్టుకొని దండులో కొలువు చేయునా? ద్రాక్షతోట వేసి దాని ఫలము తినని వాడెవడు? మందను కాచి మందపాలు త్రాగని వాడెవడు?**

**వచనము 3.** విగ్రహారాధనపై తనకున్న స్థిరనిర్ణయము సవాలు చేయబడుతుందని పౌలుకు ముందుగానే తెలుసు. తన స్థితి ఏదో విధంగా ప్రశ్నార్థకమని అతడు గుర్తించాడు. ఎందుకంటే అతని స్వంత పరిస్థితులు కొరింథులో జీవించువారి జీవితం లాంటిది కానే కాదు. అతడు విగ్రహాలయమందు కూర్చుకొనుటకు తృణీకరించబడినపుడు అతడు చెల్లించాల్సిన ఆర్థిక లేదా సాంఘిక వెల లేదు. కనీసము కొరింథులో కొందరు చేసారు. ఒక ఉపాధ్యాయుడు తాను చెల్లించవలసిన వెల ఏమిలేనప్పుడు ఇతరులను చెల్లించమని గట్టిగా అడుగుట అది సులభముగా కనబడుతుంది.

పౌలు యొక్క అవసరమైన **సమాధానము** యిది: "విగ్రహామునకు ప్రతిష్టించబడిన ఆహారమును నేను వదలుకున్నపుడు మీరు బాధపడినట్లు జరిగే పరిణామాలకు నేను బాధపడను. అయితే వేరొక సందర్భాలలో నీవు చెల్లించే తీవ్రమైన దానికి మాదిరిగా కనీసము నేను వెల చెల్లించెదను." పౌలు ఒక మంచి ఉదాహరణ ఉంచినట్లు చెప్పాడు. అతడు నియమ ప్రకారము పని చేసాడు తప్ప తన సౌలభ్యం ప్రకారము కాదు. వారి నుండి అతడు ఆశించినట్లుగా అందరికి సంబంధించి మంచిది ఏదో దానిని చేయుటకు దుఃఖకరమైన పరిణామాలను పౌలు సహించినాడు. బలహీనులైన క్రైస్తవులు తమ విశ్వాసాన్ని రాజీపరిచే సమస్యలను ఎదుర్కోకుండా ఉండడానికి ఆయన హక్కులను కోల్పోయారు. అతడు ఒకే రీతిగా నడుచుకొన్నాడని చెప్పుకోనే దానితో పౌలు "సమాధానం" ప్రారంభమైంది.

విగ్రహాలయమందు విగ్రహానికర్పించబడిన మాంసమును తినుట విగ్రహారాధన అని అపొస్తలుడు చెప్పినప్పుడు, తన గురించి తాను ఆశించినదాని కంటె కొరిథు క్రైస్తవుల నండి ఎక్కువ ఆశించలేదు. అతని వ్యక్తిగత ప్రవర్తన అతని నైతిక మరియు మతపరమైన హెచ్చరికకు బలము చేకూర్చింది. క్రీస్తును ప్రకటించు వారికి ఇది ఎల్లప్పుడూ ఆ విధంగా ఉండాలి. వ్యక్తిగత మాదిరి మరియు స్పష్టమైన నియమము ఒక దానికొకటి బలపరకొంటాయి. అలా కాకపోతే, సువార్తకు విలువ లేకుండా పోతుంది. ఎందుకనగా జీవితాన్ని రూపుదిద్ద వలసినది అతని మాదిరి చేత యితరులను నడిపించడంలో తప్పిపోతుంది.

**వచనము 4.** 9:4-7లో అభ్యంతరములకు అనేక వాక్చాతుర్యము గల ప్రశ్నలు

అడగబడెను. పౌలు మొదట **తినుటకును త్రాగుటకును మాకు అధికారము లేదా?** అని అడిగినాడు. స్పష్టమైన సమాధానం ఏమనగా "మాకు కలదు." "మాకు" అనే గొప్ప రాచరిక పదమును ఉపయోగించుట ద్వారా పౌలు యితర అపొస్తలులను మరియు సువార్త ప్రకటించు వారిని తనతో పాటు చేర్చుకున్నాడు. వ్యతిరేకమైన μὴ οὐκ (*mē ouk*, "మాకు లేదా") పదము గ్రీకు భాషలో ఉపయోగించే అత్యంత బలమైనది. మూలపదము ἐξουσία (*exousia*, "అధికారము, హక్కు"). "అన్యాపదేశము" అని అక్షరార్థముగా పిలువబడే పదాన్ని ఉపయోగించి పౌలు జీవనాధారమునకు భోజనపానియాలు అవసరమని చెప్పాడు. వారు జీవించడానికి అవసరమైన పదార్థవనరులు సంఘము నుండి ఆశించే అధికారము అపొస్తలునికి వుంది. "తినుటకు త్రాగుటకు అధికారము"ను గూర్చి పౌలు మాట్లాడినపుడు తాము ఇంకా విగ్రహములకర్పించిన మాంసమును తింటామని చెప్పుకొన ప్రయత్నించే కొరింథులోని వారికి సమానముగా ఉంది. ఈ అర్థములో ఈ రెండూ సమానమైనవే: ఈ రెండింటిలోను అధికారమును విడిచిపెట్టే అవకాశము ఎందుకనగా యితరుల ఆత్మీయ క్షేమము నిమిత్తమే గదా.

విగ్రహాలయాలలో మాంసమును తినుటకు వ్యతిరేకముగా పౌలు వాదన రెండు తలంపులను ఆధారం చేసుకొని ఉంది. మొదటిది, అది విగ్రహాపూజ గనుక సహజంగా అది తప్పు. రెండవది, అట్టి ఆచారంలో పాల్గొనే వ్యక్తి బలహీనులు నష్టపోవడానికి తన ప్రభావాన్ని ఉపయోగించు కుంటున్నాడు. ప్రభావము అనే దానికి కొంత సేపు అతను వాదించాడు. అపొస్తలుడు గాని లేదా తన పత్రిక చదివే వారుగాని తమ అధికారములతో యితరులకు కీడు చేయకూడదని నొక్కి చెప్పాడు. తదుపరి అధ్యాయములో విగ్రహాల బల్లయొద్ద భోజనం చేయుట వలన కలిగే హాని యొక్క స్వభావము విపులీకరించాడు.

**వచనము 5.** పౌలు యితర హక్కులను కూడ అలాగే విడిచిపెట్టాడు. **మాకు అధికారము లేదా**? అనే వ్యతిరేక మాటను బలముగా చెప్పటము కొనసాగిస్తున్నాడు. వివాహ విషయంలో కూడా ఇదే అడిగినాడు. యితర అపొస్తలుల మరియు కేఫా, ప్రభువు యొక్క సహోదరులవలే వివాహము చేసుకొనే అధికారము పౌలుకు ఉంది. భార్యకు లేదా పౌలుతో పాటు ప్రయాణించే ఎవరికైనా అవసరమయ్యే పటిష్టాలు గణనీయమైనవిగా ఉండేవి, కాని సంఘములో గౌరవింపదగిన స్థానములో వున్న యితరులు తమ భార్యలను వెంట బెట్టుకొని వెళ్లుతున్నారు. **విశ్వాసురాలైన భార్యను వెంట బెట్టుకొని** (περιάγειν, *periagein*) వెళ్ళడం యితరులు అంగీకరించడానికి బాగుంటుందని పౌలు భావించుట అపొస్తలునికి వివాహం గూర్చి గౌరవమైన భావన ఉన్నట్టు సూచిస్తుంది. భార్యను వెంట బెట్టుకొని పొవడాన్ని అతడు విమర్శించలేదు. ఒంటరిగా లేదా తోడుగా ప్రయాణించడం కష్టమే. కాని సేవా ప్రయాసల నిమిత్తము పౌలు కష్టాన్ని సహించినాడు. ఇతరులకు నింద లేకుండా, అతడు కొన్ని స్వాతంత్ర్యలను వదులుకున్నాడు. తాను చూపే మాదిరి ఒక బలమైన సంఘ నిర్మాణ నిమిత్తము సహోదరులు తమ "అధికారాలను" ప్రక్కన బెట్టటానికి ప్రోత్సాహకరంగా ఉంటుందనుకున్నాడు.

పౌలు చెప్పే ఈ విషయం ఆవశ్యకమైనదైనప్పటికీ, **తక్కిన అపొస్తలులవలెను,**

**ప్రభువుయొక్క సహోదరులవలెను, కేఫావలెను** అని ప్రస్తావించుట ఆదిమ సంఘ జీవి;తములోనికి క్షణికదృష్టిని కలిగించెను. లేకపోతే అది మరే విధంగాను కలిగియుండేది కాదు. “తక్కిన అపొస్తలులు” యేసు ఏర్పరుచుకున్న పండ్రెండు మందికి సమానమైనవారే (యూదా మినహాయించి మత్తీయను చేర్చుకోనాలి; అపొ. 1:21-26). “అపొస్తలుడు” అనే పదము కొన్ని సార్లు సామాన్య అర్థములో ఉపయోగించబడుతుంది. ఒక ప్రత్యేక పని మీద సంఘముచే పంపబడిన వారిని కూడ అపొస్తలుడు అంటారు. (అపొ. 14:14[2]). కాని పౌలుకు “పండ్రెండు మంది” అని తేటగా తెలుసు (1 కొరింథీ. 15:5). వారు ఒక ప్రత్యేక పని మీద ఎంచుకొనబడినవారని తెలుసు. ఆ పండ్రెండుమంది అపొస్తలులు ప్రత్యేకంగా ఎన్నుకోబడిన మత్తయి, మార్కు, లూకా మరియు వారి పాఠకులచే అంగీకరించబడినారు (మత్తయి 10:2; మార్కు 3:14; లూకా 6:13). అపొస్తలుల కార్యములో కూడ; “పండ్రెండుమంది అపొస్తలుల” పని కొద్దిగా చెప్పబడింది. కాని పౌలు మరియు కొరింథు సంఘము వారు కనీసం వారి బోధ పరిచర్యను చవి చూసారు. ఒక వేళ పేతురు కొరింథులో తన భార్యతో ఉన్నాడేమో మనకు ఖచ్చితంగా తెలియదు (1 కొరింథీ. 1:12 వ్యాఖ్యానం చూడుము).

“ప్రభువు యొక్క సహోదరులు” ఆదిమ యెరూషలేము సంఘములో తరుచుగా ఊహించిన దానికంటె ఎక్కువ చురుకుగా ఉండి ఉండవచ్చును. వారిలో యిద్దరు యూదా మరియు యాకోబులు క్రొత్త నిబంధనలోని పత్రికలు కూడా వ్రాసారు (యాకోబు 1:1; యూదా 1 చూడుము). ప్రభువు సహోదరుడైన యాకోబు (గలతీ. 1:19) యెరూషలేము సంఘులో పెద్ద (అపొ. 15:13-21; 21:18 చూడుము). ప్రభువు సహోదరులు నడిపించిన మిషనరీ ప్రయాణము గూర్చి పౌలుకు మరియు కొరింథులోని వారికి పరిచయముంది. బహుశా ఆ నలుగురు ప్రయాణం చేసియుండ వచ్చునేమో (మత్తయి 13:55 చూడుము). కొన్ని అపోక్రిప పుస్తకాలు ప్రాముఖ్యముగా నాగ్ హమ్మడి కలెక్షన్లో నాస్టిక్ టెక్స్ట్ నుండి (the Nag Hammadi collection of Gnostic texts) యేసు సహోదరులు గురించిన ప్రస్తావన ఉంది. అవి చారిత్రక విలువ యొక్క జ్ఞాపకాలు కలిగి ఉండవచ్చు.[3]పౌలు యొక్క మాటలు యిష్టా భంగాన్ని కలిగించి మనలను ఊహలలో ఉంచుతాయి. చివరిలో పండ్రెండు మందియు లేక ప్రభువు యొక్క సహోదరుల మిషెనరీ ప్రయాణమును గురించిన కొన్ని చారిత్రక ముగింపులను యిస్తుంది.

కేఫాను గూర్చి పౌలు చెప్పిన ఉదాహరణ పౌలు మరియు యితరులు అతని కెంత గౌరవం యిచ్చారో తెలియజేస్తుంది. కేఫా పౌలు రెండు పత్రికలలో, గలతీయులకు మరియు 1 కొరింథీయులకులలో మాత్రమే కన్పిస్తాడు. గ్రీకునకు చాలా సమానమైన పదము ÒపేతురుÓ అనే పదమునకు బదులుగా ఎందుకు అతడు “కేఫా” అను అరామిక్ పదమును ఉపయోగించినాడు తెలియదు. పౌలు పత్రికలు కాకుండా వేరే చోట “కేఫా” అను పేరు ఒకే ఒక్క చోట కనిపిస్తుంది (యోహాను 1:42) రెండు పేర్లు ఇంగ్లీషులో “రాయి” లేదా “బండ”గా అనువదించబడినవి. సువార్తల సారాంశము నుండి పేతురుకు పెండ్లి అయినట్లు అర్థమవుతుంది. (మత్తయి 8:14; మార్కు 1:30; లూకా 4:38). అతడు వ్యక్తి గతంగా తన భార్యతో కొరింథు వచ్చాడో లేదో తెలియదు కాని అతని మొదటి

పత్రిక అపొస్తలుడు యూదయకు ఆవల భాగంలో ప్రయాణం చేసినట్లు స్పష్టం చేస్తుంది. పౌలు, బర్నబాలు అపొస్తలులను మరియు పెద్దలను సంప్రదించినపుడు అతడు యోరుషలేములోనే ఉన్నట్లు అపొస్తలుల కార్యములు తెలుపుతుంది (అపొ. 15:7). యూదా క్రైస్తవులు ప్రభావం చూపించి, అన్యజనులలోని క్రైస్తవులపై అనధికారిక డిమాండ్లు చేస్తున్నారని చెప్పుట సురక్షితము (అపొ. 21:20 చూడుము), చివరిగా, అతడు రోమ్నకు వెళ్ళి అక్కడ హతస్సాక్షి అయినాడు. 15:7 తరువాత అతడు యోరుషలేములోనే వున్నట్లు అపొస్తలుల కార్యములు ఎలాంటి విషయాన్ని చెప్పడం లేదు. పేతురు భార్య అతనితో ఉన్నట్లు పౌలు చెబుతున్నారు.

**వచనము 6.** పౌలు యొక్క రెండవ సువార్త ప్రయాణం ప్రారంభమైన తరువాత, అతడు, బర్నబాలు వేరై ఎవరి దారిన వారు వెళ్ళినపుడు అపొస్తలుల కార్యములయందు బర్నబా యిక కనబడలేదు. పౌలు అతనిని గలతీయులలో మూడు సార్లు (గలతీ. 2:1, 9, 13), 1 కొరింథీలో. ఒకసారి (1 కొరింథీ. 9:6) మరియు కొలొస్సయులకులో ఒకసారి (కొలొస్స. 4:10) ప్రస్తావించినాడు. ఆ తరువాత ఎక్కడ అపొస్తలుడు తనకు బర్నబాకు మధ్యగల వివాదం గురించి ప్రస్తావించలేదు. యోహాను అను మారుపేరుగల మార్కు విషయంలో వారిద్దరు తీవ్రంగా వివాదమాడుకున్నప్పటికీ (అపొ. 15:36-40) మరియొక విధంగా వారు మంచి సంబంధమును కలిగియున్నట్లు తెలుస్తుంది. పౌలు ఎల్లప్పుడు అతని గురించి మంచిగానే చెప్పాడు.

బలహీన సహోదరుల నిమిత్తము తమ అధికారాలను విడిచిపెట్టాలని వారిని బలవంత పెట్టినపుడు కొరింథీయులకు తన విశ్వాస్యతను నిరూపించుకొనుటకు పౌలు తాను వారితో వాదించనట్లుగా తాను ఖచ్చితంగా చేసియున్నాని చూపించినాడు. అతడు మూడు ప్రత్యేక విషయాలను పొందుపరచాడు. మరియెక్కువ చేర్చియుండవచ్చును. మొదట కొరింథు సంఘము నుండి ఆర్థిక సహాయాన్ని అతడు తిరస్కరించాడు. అతనికి తినుటకు, త్రాగుటకు అపొస్తలునిగా అధికారము ఉన్నప్పటికీ అలా చేసాడు. రెండవది, తనతో పాటు తన భార్యను తీసుకువెళ్ళే ప్రతి అధికారం ఉన్నప్పటికీ ప్రతి తన ప్రయాణంలో భార్య లేకుండా చూసుకున్నాడు. అతని మూడవది మొదటి దాని దగ్గరకు తిరిగి వచ్చింది. సంఘ సహాయముపై ఆధారపడే అధికారం అతనికి వుంది కాని తన భౌతిక అవసరముల నిమిత్తము తన చేతులతో కష్టపడి పనిచేయుటకు ఎంచుకున్నాడు. **పనిచేయకుండుటకు నేనును బర్నబాయు మాత్రమే అధికారము లేనివారమా**? అని అతడు అడుగుచున్నాడు.

ఒక వెలుపలి వ్యక్తి పౌలును గ్రీకు-రోమన్ ప్రపంచంలో శ్రేష్టుల గుంపులో లెక్కించవచ్చును. వారి వనరులు మరియు సామాజిక అంతస్థు కాయా కష్టం పని చేయకుండ ఉండులాగున అతనిని అనుమతించాయి. అతడు విద్యావంతుడు అతని కుటుంబ స్థితి అతని తార్సు నుండి యెరూషలేము వెళ్లి ఒక ప్రముఖుని పాదాలవద్ద విద్య నభ్యసించేలా చేసింది (అపొ. 22:3). అతడు రోమ పౌరుడైనందున (అపొ. 22:28) తన కుటుంబ పరువు పరీక్షించబడింది. కొరింథులోని క్రైస్తవులు పౌలు లాంటి ప్రముఖ వ్యక్తి తన స్వంత ఖర్చుల కోసం కష్టపడి పనిచేస్తాడని ఊహించియుండరు. రోమాలోని ధనవంతులు పనులకు అనుమతిస్తు పంపు ఉత్తరాలు సహజంగా బానిసలు మరియు

కూలీల కొరకు ఉంటాయి గాని తమ స్వంత వారికి కాదు.[4]

పౌలు బోధించినందుకు అతడు ఆర్థిక సహాయము పొందడానికి పాత్రుడు. ఈ ఆలోచనను సాంస్కృతిక పద్ధతులతో ముడిపెట్టారు. కాని అతడు మరియు బర్నబాలు వారి సేవ నిమిత్తం ఆ ఆధిక్యతను వదులు కోవడానికి యిష్టపడినారు. తమ హక్కులను ఉపయోగించుకోకుండ తిరస్కరించడం, ఇతర క్రైస్తవులు పరిగణలోకి తీసుకోవాలనే దృష్టాంతమును ఉంచారు. అన్యదేవతల గౌరవార్థం చేసే విందులు ఆచారాలలో తాము పాల్గొనడం సమర్థనీయమే అని కొరింథు క్రైస్తవులు చెప్పుకున్నట్లయితే (అది పౌలు సమ్మతించనిది), ఆలాగు చేయకుండుటకు అపొస్తలుడు కారణము చూపించాడు.

**వచనము 7.** సంఘు ఖర్చుతో ఆహారం మరియు పానీయం స్వీకరించడానికి తన హక్కును బలపరచటానికి అపొస్తలుడు మరి మూడు ప్రశ్నలు అడిగినాడు. అవి యన్నియు తన దగ్గర స్వీయ స్పష్టమైన సమాధానం “ఎవరికీ లేదు” అనే జవాబువున్న ప్రశ్నలే. అవి వాక్చాతుర్యముతో కూడినవి. ఎవ్వడు వాటికి స్థిరమైన జవాబు చేప్పలేదు. ఖచ్చితంగా, **సైనికుడిని** బాడుగకు కుదుర్చుకొనువాడు అతని **ఖర్చును** చెల్లిస్తాడు. ప్రతి వ్యవసాయకుడు తన ద్రాక్షతోటలో **ఫలము తినాలని ఆశిస్తాడు**. అదేవిధంగా మందను కాచేవాడు **మందపాలను ఉపయోగించుకుంటాడు**. సైనికులు, వ్యవసాయదారుడు తమ శ్రమలకు తగిన ఫలితాలను ఆశిస్తారు.

ఖర్చు (ὀψώνια, *opsōnia*) తరుచుగా జీతము అను అర్థములో ఉపయోగించబడింది. పౌలు దీనిని సామాన్య నిర్వచనంలో విస్తరించినాడు. సైనికుని అవసరాలు అతని ఆయుదాలతో కలిసి, ఆహారము, చెప్పులు, బట్టలు మరియు గుడారము. దేవుని రాజ్యములో శ్రమపడే వారిని పౌలు విధి నిర్వహణలోవున్న సైనికునితోను, తన ద్రాక్షతోటను కాయు వ్యవసాయకునితోను లేదా తన మందను మేపే కాపరితోను పోల్చాడు. వారికి భౌతిక సహాయమును నిరాకరించడం అసమంజసమైనది.

తన పరిచర్య ముందుకు సాగునట్లు అతడు డబ్బులు పొందడానికి ప్రతి అధికారమును కలిగియున్నప్పటికీ, సైనికుడు, వ్యవసాయకుడు మరియు మందను కాయువాడువలే కాకుండా అతడు ఏదీ తీసుకోకుండా నిరాకరించాడు. అతడు తన స్వంత అవసరాల కోసం కష్టపడుతుంటే దేవుడు తమకప్పగించిన ప్రాముఖ్యమైన పనినుండి తన ప్రయత్నాలు ప్రక్కదారి పడతాయి. అపొస్తలుడు తన ఆధికారాన్ని కాపాడుకున్నాడు. అయినప్పటికి తన అధికారాలను కాదనటానికే తాను సిద్దపడినానని చూపుట ద్వారా అతను ఆ పని చేసాడు. తాను డబ్బులు అంగీకరిస్తే తన ఆత్మీయ నాయకత్వము మరుగైపోతుందని కొరింథు సంఘులో తనకున్న సంబంధమును అతడు నిర్మించుకున్నాడు. అపొస్తలుడైన పౌలు హేతువులో స్పష్టంగా, కొరింథీయులు క్రైస్తవ స్వాతంత్ర్యమును విగ్రహాల ఆలయంలో తినడానికి ఒక సాకుగా ఉండకూడదని బోధించాడు. క్రైస్తవ సందేశమును రాజీపరచే విధానములో ఏ అధికారమును వినియోగించాలని వారు కోరకూడదు.

కారణము కొరకు వేడుకొనుటతో, సువార్త ప్రకటించువారికి సంఘుము వారి భౌతిక అక్కరలు తీర్చాలని ఆశించుటకు హక్కు కలదని పౌలు చూపించాడు. కొరింథులోని క్రైస్తవులు విన్నవర్తమానము ద్వారా రక్షించబడినారు. జీవించడానికి దేవుడు

వారికిచ్చిన జీవన విధానం ద్వారా వారు ఆశీర్వదించబడినారు. వారు ఉచితంగా పొందినందువలన సువార్త ప్రకటనకు వారు సహాయము చేయుటకు ఆసక్తి కలిగియుండాలి. అందువలన వారు పొందిన ఐశ్వర్యములో యితరులు పాలు పొందుతారు.

సువార్త ప్రకటించవారు సువార్త వలననే జీవించాలి అని అపొస్తలుడు గట్టిగా వాదించుట వలన విగ్రహారాధన, స్వాతంత్ర్యము విగ్రహాలయమందు మాంసము తినుట గూర్చిన ప్రశ్నలు అంతరించిపోతాయి. సంఘము నుండి అపొస్తలుడు డబ్బు తీసుకొనుటలో గల అతని అధికారము అతనికి చాలా ప్రాముఖ్యము. కాని అలాగే డబ్బును నిరాకరించే అధికారము అతనికి ఉంది. వారి యొద్ద నుండి ఏమీ తీసుకోకుండ ఉండుటకు అతనికి ఏమి జరుగిందో కొరింథు సంఘము తీసుకొనవలసియుంది. అది ఏమిటి అనేది గ్రంథము ఎన్నడు వివరించలేదు. కాని ఆ విషయాన్ని అతడు పదేపదే చెప్పడం ద్వారా ఆ నియామానికి అతడు జతపరచిన ప్రాధాన్యత సాక్ష్యమిస్తుంది.

దీనిని నొక్కిచెప్పిన తరువాత సంఘము నుండి సహాయము పొందడమను ప్రకటించే వారికి యిది సరియేననుట. అపొస్తలుడు లేఖనాల నుండి అధికారిక ఋజువు వైపు తిరిగాడు. సువార్త ప్రకటించువారు సువార్త బోధ ద్వారా జీవించాలని అతడు ఆశించడాన్ని, దేవుడు స్పష్టము చేసాడని చెప్పాడు.

## ఒకని పనినుండి మేలు పొందుట (9:8-14)

**8ఈ మాటలు లోకా చారమును బట్టి చెప్పుచున్నానా? ధర్మశాస్త్రము కూడ వీటిని చెప్పుచున్నది గదా?**

**9-కళ్లము త్రొక్కుచున్న యెద్దు మూతికి చిక్కము పెట్టవద్దు**

**అని మోషే ధర్మశాస్త్రము వ్రాయబడియున్నది. దేవుడు ఎడ్ల కొరకు విచారించుచున్నాడా? 10కేవలము మనకొరకు దీనిని చెప్పుచున్నాడా? అవును, మనకొరకే గదా యీ మాట వ్రాయబడెను? ఏలయనగా దున్నువాడు ఆశతో దున్నవలెను, కళ్లము త్రొక్కించువాడు పంటలో పాలు పొందుదునను ఆశతో త్రొక్కింపవలేను. 11మీకొరకు ఆత్మ సంబంధమైనవి మేము విత్తియుండగా మీవలన శరీర సంబంధమైన ఫలములు కోసికొనుట గొప్ప కార్యమా? 12ఇతరులకు మీ పైని యీ అధికారములో పాలు కలిగిన యెడల మాకు ఎక్కువ కలదు గదా? అయితే మేము ఈ అధికారమును వినియోగించుకొనలేదు. క్రీస్తు సువార్తకు ఏ అభ్యంతరమైనను కలుగజేయకుండుటకై అన్నిటిని సహించుచున్నాము. 13ఆలయకృత్యములు జరిగంచు వారు ఆలయము వలన జీవము చేయుచున్నారనియు, బలి పీఠము నొద్ద కనిపెట్టుకోనియుండువారు బలిపీఠముతో పాలివారైయున్నారనియు మీరెరుగరా? 14అలాగున సువార్త ప్రకటించువారు సువార్తవలన జీవింపవలెనని ప్రభువు నియమించియున్నాడు.**

9:8-10లోని కళ్లము త్రొక్కుచున్న యెద్దును గూర్చిన ప్రస్తావన యొక్క సారమేమనగా సువార్త ప్రకటించువారు సువార్త పని యొక్క ఫలమును పొందే

అధికారమును గూర్చిన వాదనకు పాఠ్యభాగము యొక్క నేపథ్యము అవసరమైయున్నది. అపొస్తలుడు వ్రాసిన సంగతి 8:1లోని "విగ్రహములకు బలిగా అర్పించిన వాటి విషయము" చుట్టు ముట్టిన ప్రశ్నల పై ప్రభావము చూపాయి. విగ్రహాలయమందు విగ్రహాలకు అర్పించిన మాంసమును తినుట విగ్రహాలకర్పించిన ఆహార ఆచారాలతో పాటు చేయుట విగ్రహారాధనయే అని పౌలు చెప్పాడు. ఎలాంటి జ్ఞానము కాని మానసిక సిద్ధపాటు గాని దానిని మార్చదు. ఒప్పుకొనని వారికి, మానసిక సిద్ధపాటుతో బహిరంగ పనులు మరియు వాటివెంట వచ్చే పనులు మధ్యగల తేడాను వివేచించే హేతువ స్వభావం కొరతతో ఉన్నవారికి వీరి మాదిరి నాశనం చేయగలదని అపొస్తలుడు విద్యావంతులకు గుర్తు చేసాడు. వారి జ్ఞానము బలహీనులను నాశనం చేస్తుంది.

తన స్వంత మాదిరినే చూపించుట ద్వారా పౌలు తన బోధను బలపరుస్తున్నాడు. అపొస్తలుని దానికంటె కొరింథు క్రైస్తవులకు విగ్రహాలయమందు భోజనం చేయులాగున సామాజిక వృత్తికలు చోటు చేసుకున్నాయి. అయినప్పటికీ యితరులు క్షేమము నిమిత్తం తాను మార్చుకున్న తన పనుల సాదృశ్యాలను, ఆ సందర్భాలను చూపించాడు. కొరింథు సంఘము నుండి భౌతిక సహాయమును అతడు తీసుకొనడాన్ని నిరాకరించడమే వాటిలో ప్రాముఖ్యమైనది. అయినప్పటికీ అలా చేయడం అతనికున్న హక్కుల పరిధిలోనే ఉంది. లేఖనము మరియు అనుభవము అతని వాదనను బలపరచినవి.

జంతువులు క్రూరత్వమును తెలియజేయు నిమిత్తము కళ్లము త్రొక్కుచున్న ఎద్దు మూతికి చిక్కము పెట్టవద్దు అన్న విషయాన్ని పౌలు యిక్కడ ఉదాహరించడము లేదు. "తక్కువ దానినుండి గొప్పదానికి" అను వాదనలో ఈ మాటను ఉపయోగించినాడు.

**వచనము 8.** పౌలు తరుచుగా **ధర్మశాస్త్రమును** గూర్చిన వ్రాసాడు. ఎందుకనగా "ధర్మశాస్త్రమును" మించిన క్రీస్తు సువార్తను వివరంచడమే అతని ఉద్దేశము. క్రీస్తు ధర్మశాస్త్రమును నెరవేర్చి దానిని అడ్డము లేకుండ ఎత్తివేసాడు (కొలొస్స. 2:14). ధర్మశాస్త్రము "యొక్క శాపము" (గలతీ. 3:13, 14) ప్రక్కన విశ్వాసము ద్వారా నీతిమంతులుగా తీర్చబడుట వలన కలిగే ఆశీర్వాదమును ఉంచడానికి అపొస్తలుడు వెనుకాడలేదు. నీతిమంతునిగా తీర్చబడుటకు దర్మశాస్రముపై ఆధారపడటానికి ప్రయత్నించే క్రైస్తవుడు "కృపలో నుండి తొలగిపోయాడు" (గలతీ. 5:4). అదే సమయంలో, దర్మశాస్త్రము పరిశుద్ధమైనది (రోమా. 7:12) అని పౌలు ప్రకటించాడు. కొన్ని సందర్భాలలో క్రైస్తవ సిద్ధాంతమును బలపరుచుటకు ధర్మశాస్త్రమును ఆశ్రయించాడు. అదే సమయంలో, మరి కొన్ని సందర్భాలలో యూదులకు మాత్రమే అన్వయింపదగిన అవసరతలను బొత్తిగా నిరాకరించాడు. ఈ విషయంలో, సంఘము సేవకుల భౌతిక అవసరాలను తీర్చాలన్న అపొస్తలుని బోధను ధర్మశాస్త్రము బలపరచింది. దానికి మించి, తన ఆధార వాక్యమును సమర్థించే అనుదిన ప్రవర్తన పద్దతులను పౌలు చూపించినాడు.

**వచనములు 9, 10.** 9:9లో చెప్పబడినది ద్వితీ. 25:4లోనిది. సిస్సహాయులకు, అవసరతగల వారికి అవసరాలు తీర్చడంతో పాటు జంతువులను కూడా మానవుల వలే

చూడాలని మోషే ధర్మశాస్త్రము కోరింది. **నూర్చెడి యెద్దు మూతికి చిక్కము వేయకూడదు** ("ధాన్యము త్రొక్కుకచుండగా"; NIV). ఆ విధముగా చేయడమంటే దేవుడు ఈ ప్రకృతి ప్రపంచములో నిర్మించిన ఔన్నత్యమును లేదా మర్యాదను భంగ పరచడమే. జంతువుల పట్ల శ్రద్ధ చూపించాలని కూడా ధర్మశాస్త్రములో వేరే చోట్ల కోరబడింది. ఉదాహరణకు, ఇశ్రాయేలీయుడు పక్షుల కుటుంబమంతటిని చంపకూడదు (ద్వితీ. 22:6, 7). ఎవడైనా ఒకడు గాడిద "బరువు క్రింద పడియుండుట" చూచిన యెడల ఆ జంతువు పగ వానిదైనను అతడు దాని రక్షింపవలెను (నిర్గమ. 23:5). ధర్మశాస్త్రము జంతువుల పట్ల శ్రద్ధను వివరించినది. అయితే పౌలు వెంటనే తన ప్రజల పట్ల దేవుని శ్రద్ధపైపు తిరిగాడు. **దేవుడు ఎడ్ల కొరకు విచారించుచున్నాడా?** అతని ప్రశ్నకు సరియైన సమాధానము అవును, దేవుడు ఎడ్ల కొరకు విచారించుచున్నాడు, కాని ఆయన అంతకంటే ఎక్కువగా మనుష్యులను గూర్చిన విచారించుచున్నాడు. ఎద్దు మూతికి చిక్కమును గూర్చిన అజ్ఞను పౌలు వివరించి చెప్పాడు. వారి శ్రమకు తగిన ఫలమును పంచుకొనుటకు ప్రజలకు గల అధికారమును గూర్చిన రూపకాలంకార వాక్యము ఇది. అయితే ద్వితీయోపదేశ కాండములో జంతువుల పట్ల మానవుల ప్రవర్తనను గురించి తప్ప మరి దేనిని గురించి ఈ భాగము మనకు బోధించదు.

**మన కొరకు దీనిని చెప్పుచున్నాడా?** అని పౌలు అడుగుచున్నాడు. NASBలో "మన కొరకు" అనుమాట "నిశ్చయముగా" అని బాగా అనువాదం చేయబడింది. ఎద్దును గురించి దేవుడు ఎలాంటి మంచి శ్రద్ధను నలిగి యున్నప్పటికి ఆయన ఇంకా అంతకంటే ఎక్కువ శ్రద్ధను మనుష్యులపట్ల కలిగియున్నాడు. ఎద్దు తన కష్టమునకు తగిన ఫలములో పాలుపొందవలెనన్న సూత్రము "నిశ్చయముగా" మానవులకు వర్తిస్తుంది.

చిక్కము పెట్టని ఎద్దు నిరీక్షణతో దున్నే వానితోను మరియు పంటను అనుభవిస్తాననే ఆశతో **కళ్లము త్రొక్కువానితోను** పోల్చబడింది. **దున్నువాడు ఆశతో దున్నవలెను, కళ్లము త్రొక్కించువాడు పంటలో పాలుపొందుదునను ఆశతో త్రొక్కింపవలెను.** కళ్లము త్రొక్కుచున్న ఎద్దు దాని కళ్లమును అనుభవించినట్టయితే మరి ఎంత ఎక్కువగా దున్నువాడు లేదా కళ్లము త్రొక్కువాడు తన శ్రమకు ఫలితము కొరకు ఎదురుచూస్తాడో గదా!

ఈ దృష్టాంతములను ఉదహరించిన తరువాత, పౌలు నశించు వారికి సువార్త ప్రకటించువాడు, తాను సేవచేయుచున్న వారి యొద్దనుండి భౌతిక సంబంధమైన మేలులు పొందాలని గట్టిగా చెప్పాడు. ఇతరుల మధ్యలో పౌలు అట్టి సహాయము పొందుటకు అధికారము కలిగియున్నాడు. అతడు ఈ అధికారాన్ని వదులుకున్నాడు. ఎందుకంటే అతడు దానిని అంగీకరించుట ద్వారా కొందరు సహోదరుల విశ్వాసము నిరాశకు గురవుతుందని అతడు నమ్మాడు. కొరింథీయులు తమలోని విశ్వాసములో బలహీనముగా నున్నవారి గురించి విచారము ద్వార తన మాదిరిని అనుసరించాలనుకున్నాడు. మానసిక సిద్దపాటు విగ్రహారాధనను అంగీకార ప్రవర్తనగా మార్చుతుందని పౌలు ఒప్పుకొనినా - కానీ ఆయన అలా అంగీకరించలేదు - తమకంటే బలహీనుల నిమిత్తము జ్ఞానముగల క్రైస్తవులు ఈ ఆచరణకు తమ వీపు చూపవలసి వచ్చింది.

**వచనము 11.** 9:8-14లో కొరింథీయుల నుండి డబ్బును తీసుకోవడం నిరాకరించడాన్ని ఎక్కడ ఇంత వివరముగా చెప్పినట్లు కనబడదు. పైపైకి, పౌలు ఆశించే **శరీరసంబంధమైన ఫలములు** (τὰ σαρκικὰ, *ta sarkika*) చాలా ఎక్కువని కొరింథులోని కొందరు నమ్మేవారు. బాహ్యమునకు, వారికి అతడు కొరింథులో తరుచుగా కన్పించే తాత్త్వికులవలే యుండవచ్చును. తమ్మును తాము నియమించుకున్న ఈ బోధకులు తమ బోధల యొక్క యోగ్యతతో నిమిత్తము లేకుండా డబ్బులు ఎప్పుడు ఆశిస్తూ ఉండేవారు. అట్టివారితో తనను పోల్చినందుకు అపొస్తలుడు ఎంతో బాధపడి ఉంటాడని నిస్సందేహంగా చెప్పవచ్చును. అందువలనే సువార్త ప్రకటనా పనికి భౌతిక సహాయం ఒక అవరోధంగా మారకూడదని నిర్ణయించుకొని ఉంటాడు. ఇతర సంఘాల వారు యిచ్చిన దానితోనే అతడు తృప్తి పొందివుంటాడు. అవసరమైనప్పుడు తన స్వంత అవసరాలకు కష్టపడి పని చేసాడు. తనతో పాటుగా వున్న డబ్బులకు ప్రకటించే వారిని అతని నిర్ణయం మౌనంగా ఉండేలా చేసింది. కాని యిది కొరింథులో కొందరని బాధించింది. తమ సహాయాన్ని నిరాకరిస్తూ యితర క్రైస్తవుల యొద్ద నుండి సహాయాన్ని పొందడాన్ని వారు అనుమానంగా భావించారు (2 కొరింథీ. 11:8).

పౌలు వారికి దేవుని వాక్యమును ప్రకటించి కొరింథీయుల మధ్య **ఆత్మసంబంధమైన వాటిని** (τὰ πνευματικὰ, *ta pneumatika*) విత్తినాడు (లూకా 8:11; అపొ. 18:4 చూడుము). సమస్త జనులకు విమోచన సిద్ధపరుచుటకై యూదా పితరులకు తన్నుతాను ప్రత్యేక్షపరుచుకొన్న సృష్టికర్తయైన దేవుడు ఒక్కడే అని పౌలు గ్రీకులను ఒప్పింపజేశాడు. వారు గ్రీకు దేవాలయాలు, తమ సంస్కృతి చిహ్నాలు, ఉనికిలో లేని దైవత్వాలకు గౌరవంగా కట్టబడినవి అన్నారు. ఇది వారు అంగీకరించుటకు చేదు సత్యముగా ఉంది. గ్రీకులను ఒకరకంగా ఒప్పించాలి, యూదులకు మరో రకంగా బోధించాలి. పౌలు యూదులకు బోధిస్తూ వారు చాలా కాలంగా ఎదురు చూస్తున్న మెస్సీయా - నజరేయుడైనా యేసుని, ఆయన వారి రక్షకుడు. ఆయన దావీదు వలె యుద్ధాలు చేసే యోదుడు కాదని వారిని సమ్మతింపజేసాడు. "క్రీస్తు ఈ లాగు శ్రమపడి తన మహిమలో ప్రవేశించుట అగత్యము కాదా" (లూకా 24:26; అపొ. 17:3 చూడుము). పౌలు దేవుని కృపను మరియు అంకురార్పణ సందేశమును విత్తాడు. పాపమునుండి తిరుగి, తిరుగుబాటు మరియు మరణము నుండి తిరిగి అనేకులు విశ్వాసమునకు విధేయులైనారు. మరియు కొరింథీయులలో అనేకులు "విని విశ్వసించి బాప్తిస్మము పొందిరి" (అపొ. 18:8). ఏదైనా "భౌతిక సంబంధమైనవి" (1 కొరింథీ. 9:11) కొరింథీయుల యొద్ద నుండి అపొస్తలుడు తీసికొనియుంటే అది అతడు వారికందించిన సమృద్ధిగల ఆశీర్వాదములకు కేవలము చాలా అల్పమైనది మాత్రమే అవుతుంది.

**వచనము 12.** తన అపొస్తలత్వముపై శత్రువులు చేసిన వ్యక్తిగత దాడులకు పౌలు తన జవాబును ఒక సూత్రము కొరకు చేసిన వాదముతో పెనవేసాడు. తన **అధికారమును**/హక్కును పునరుద్ఘాటించుటకు అతడు యిలా చెప్పడం లేదు. విషయము పూర్తి అయింది (9:15). కొరింథీ సహోదరుల నుండి అతడు భౌతిక సహాయాన్ని అంగీకరించడు. ఇతరుల వలే భౌతిక సహాయాన్ని అంగీకరించుటకు అతనికి అత్యధికమైన అధికారమునప్పటికి, పౌలు **క్రీస్తు సువార్తకు ఆటంకము**

కలుగనియ్యడు. వాస్తవానికి, అతను అందరికంటే ఎక్కువ హక్కును కలిగి ఉన్నాడు. తన వాదనను బలపరుచ కోవడానికి అపొస్తలుడు ఈ అధికారాన్ని వినియోగించుకోలేదు. విశ్వాసములో బలహీనులలను ప్రోత్సహపరచడము కంటె ఈ అధికారల నిశ్చయత చాలా తక్కువ ప్రాధాన్యత కలది.

**ఇతరులకు మీ పైని ఈ అధికారములో పాలు కలిగిన యెడల** అని అపొస్తలుడు చెప్పినపుడు "యితరులు" అని ఎవరిని ఉద్దేశించి అతడు అంటున్నాడో స్పష్టంకాలేదు. కొరింథీయుల ద్వారా ఆర్థిక సహాయం పొందిన ప్రత్యేక వ్యక్తులు గురించి అతడు మాట్లాడుచున్నాడా? ఒక వేళ ఆ వ్యక్తి అపోల్లొ అయ్యుంటాడా (3:5, 6) కాని అతడు ఎక్కువ కాలము ఆ పట్టణంలో ఉండునట్లు తెలుస్తుంది (16:12). తనకు తాను అన్వయించు కొనుటకు నిరాకరించే ఆ నియమాన్ని కాపాడే మొరటు స్థితిలో పౌలు వున్నాడు. వారికి క్రీస్తును ప్రకటించిన ఎవరికైనా కొరింథీయులు సహాయం చేసివుంటారని ఊహించుకుందాం. ఆర్థిక సహాయాన్ని అంగీకరించడం తిరస్కరించడం ద్వారా అతని అపొస్తలత్వము రాజీపడిందని వాదించే వారికి అతడు తన స్థానాన్ని తిరిగి గుర్తు చేసాడు. తను ప్రకటించే సువార్తకు ఎలాంటి నష్టము కలుగకూడదనే పౌలు కొరింథీయుల నుండి సహాయం పొంద నిరాకరించారు.

కొరింథీయుల యొద్దనుండి తాను సహాయం తీసుకుంటే అది తన సేవలో రాజీపడినట్లుగా ఉంటుందని పౌలు ఎందుకు భావించాడు? ఇందుకు తగిన వివరాలు అపొస్తలుడు యివ్వలేదు. పౌలు తన స్వలాభం కోసం తన స్థానాన్ని ఉపయోగించుకుంటున్నాడని కొరింథు సంఘములో బహుశా కొందరు అన్నారేమో దానిని బట్టియే అపొస్తలునికి వారికి మధ్య సమస్యలు ఉత్పన్నమైయుండ వచ్చును. ప్రతి ఒక్కరు దీనితో ఏకీభవించి యుండక పోవచ్చును. కాని అందరికి ఒకటే తెలిసివుంటుంది. సువార్తను ప్రకటిస్తూ లాభం పొందుతాడని తనను ఎవరు ఆరోపించకుండునట్లు స్థిరచిత్తుడై సమస్తమును ఒర్చుకోవాలని పౌలు నిర్ణయించుకున్నాడు. క్రీస్తు కొరకు ఆత్మలను సంపాదించడంలో తన వ్యక్తిగత అవసరాలను అనుమతించకూడదని యిలా చేసి వుంటాడు.

వాటన్నింటిని ప్రక్కన బెడితే, సంఘము పరిమితులలో తనకు సహాయము చేస్తుందని అపొస్తలుడు ఎదురుచూసియుండవచ్చును. 16:6లో కొరింథులో తాను శీతాకాలంలో గడిపే దాని గురించి వ్రాసాడు. తాను వ్రాస్తూ తాను అక్కడ గడిపిన తరువాత "అప్పుడు నేను వెళ్ళుడి స్థలమునకు మీరు నన్ను సాగనంపవచ్చును" (16:6; 2 కొరింథీ. 1:16 చూడుము) అని అంటున్నాడు. "నన్ను సాగనంపవచ్చు" అని మర్యాదగా వారికి తన ఆర్థికపరమైన సహాయముతో కూడిన అవసరతను గుర్తు చేస్తున్నాడు. (రోమా. 15:24 చూడుము). తాను పట్టణములో ఉన్నప్పుడు కాకుండ సేవా పరిచర్యలో తనకు ఆర్థిక సహాయము కొరకు కొరింథీయుల యొద్ద నుండి తీసుకోవడానికి పౌలు సిద్ధముగా ఉన్నాడు. అయితే పట్టణములో ఉన్నప్పుడు తన పని కొరకు సహాయం వద్దన్నార.

**వచనము 13.** తన ఆధారాలను, కారణాలను 9:12లో ముగించి వెనకకు వచ్చి మరలా ప్రారంభిస్తున్నాడు. 9:8, 9 తరువాత 9:13, 14లోని అతని వాదనలు

సరిపోయినట్లున్నవి. 8వ అధ్యాములోని విగ్రహారాధన కొరకు విగ్రహాలయమందు అర్పించబడిన మాంసమును తినే విషయముతో ఈ తలంపులు చేర్చు నిమిత్తమై పౌలు యిష్టపూర్వకంగానే వాటిని గురించి మాట్లాడినాడు. కొరింథు సంఘము నుండి భౌతిక సహాయాన్ని పొందడం నిరాకరించడమనేది తాను చేస్తున్న పెద్ద వాదనకు సహాయకరంగా ఉంటుంది. బలమైన మరియు జ్ఞానముగల క్రైస్తవులు విశ్వాసమందును, జ్ఞానమందును బలహీనులైన సహోదరుల విశ్వాసమును కాపాడు నిమిత్తము తమ హక్కులను పోగొట్టుకొనుట ద్వారా క్రీస్తు ఆత్మతో పనిచేయుదురు.

కొరింథీయుల యొక్క గ్రీకు మనస్తత్వము ప్రకారము, **ఆలయకృత్యములు జరిగించువారు** అన్యులైన లేదా యూదులైన వారు బలిపీఠము మీద బలులర్పించే యాజకులు వంటివారే. గ్రీకు నగర పూజలలో యూదులలో అహరోను లేదా సాదోకు సమానమైన వంశపారంపర్యంగా లేదా వృత్తిరీత్యా యాజకత్వం అంటూ ఏమిలేదు. ఒకడు గ్రీకు నగరంలో యాజకత్వమును కొద్ది కాలము పాటు నిర్వహించడానికి ఎన్నిక ద్వారా నియామకం ద్వారా లేదా కొనుగోలు ద్వారా వస్తాడు.[5] గ్రీకులకు యాజకునిగా ఉండటమంటే ఏ ఇతర అధికారిక పనులు నిర్వహించడంలో సమానము. ఈ స్థానమునకు ఆధిక్యతలు మరియు ఆర్థిక పరమైన లాభాలు కలుగుతాయి.

యాజకులలకు ప్రాధాన్యమైన ఆధిక్యులకై పౌలు దృష్టిని మరల్చాడు. బలులో భాగాన్ని వారి స్వంత వినియోగానికి వారు తీసుకుంటారు. బల్యర్పణ సేవలను జరిగించువారు **దేవాలయములో ఆహారమును భజించుదురన్న** సామాన్య విషయాన్ని పౌలు తెలియజేసాడు. యాజకుని పనికి మరియు సువార్త ప్రకటించు వానికి మధ్య సమతుల్యత ఖచ్చితంగా కాదు కాని అపొస్తలుడు చెప్పాలనుకున్న విషయానికి యిది తోడ్పడుతుంది.

**వచనము 14.** సాధారణంగా యూదా మతాలోను, అన్యమతాలలోను అంగీకరించబడే విషయమేమనగా బలులర్పించు వారికి సహాయం చేయువారు బలిపీఠము మీద నున్న వస్తువులలో పాలు పొందాలి. అదే నియమం క్రైస్తవ సేవలో కూడ అన్వయించబడుతుంది. సువార్థికుని విదులు మరియు ఆర్థిక బహుమానం బలిపీఠము వద్ద సేవ చేసే యాజకులతో సమానమైనదిగా లేకపోయినప్పటికీ రెండిటికీ ఒకే గీత గీసిన నియమము అన్వయించబడుతుంది. ఒకవేళ పోలిక ఖచ్చితం కాకపోయిన ప్రభువు చెప్పిన మాట నిస్సందేహంగా వుంది: ఆలాగున **సువార్త ప్రచురించువారు సువార్తవలన జీవింపవలెనని ప్రభువు** నియమించియున్నాడు. పౌలు చెప్పింది సువార్తలలో వ్రాయబడని ప్రభువు చెప్పిమాటే కావచ్చును. ప్రభువు పండ్రెండు మందిని నశించిన ఇశ్రాయేలీయుల వద్దకు పంపుతు వారితో చెప్పిన మాటలో నుండి తీసికొనియుండవచ్చును. "మరియు మీరు ఏపట్టణములోనైన గ్రామములోనైను ప్రవేశించున్నపుడు అందులో ఎవడు యోగ్యుడో విచారణ చేసి అక్కడనుండి వెళ్ళు వరకు అతని యింటనే బస చేయుడి" (మత్తయి 10:11).

సంఘములో ఎటువంటి వారసత్వ లేదా వృత్తి పరమైన యాజకుడు లేకపోయిన, దాని సభ్యులు బోధకు, ప్రసంగాలకు తమ జీవితాల నర్పించిన వారి వలన మేలు పొందుచున్నారు. శరీరము కట్టబడుతుంది. విషయాలు ఇక్కడ సాధారణమే. పూర్తికాల

సేవలో వున్నవారు సేవ చేసే సంఘముచే పోషించబడాలి (గలతీ. 6:6 చూడుము).

ఒక ప్రశ్నతలెత్తుతుంది. "సువార్తను ప్రకటించువారు సువార్త వలననే జీవించాలని ప్రభువు ఆజ్ఞాపించినట్లయితే" మరి డబ్బు ఇవ్వడం లేదా తీసుకోవడం అనేది బోధకుని లేదా సమాజమునకు ఐచ్చికమా? ఏ అధికారముతో పౌలు వ్రాసాడు. "అయితే మేము ఈ అధికారము వినియోగించకొనలేదు. క్రీస్తు సువార్తకు ఏ అభ్యంతరమైనను కలుగజేయకుండుటకై అన్నిటిని సహించుచున్నాము" (9:12). ప్రభువు ఆజ్ఞాపించిన దానిని చేయాలనే నియమం క్రింద అతడు లేడా? Garland ఈ ప్రశ్నకు యీ విధంగా స్పందించాడు: "పౌలు తాను ప్రభువు ఆజ్ఞకు అవిధ్యుడునగుచున్నానని గ్రహించలేదు [అతడు భౌతిక సహాయము తిరస్కరించినపుడు] కాని తాను దానిని అంగీకరించాడానికి లేదా తిరస్కరించాడానికి స్వతంత్రుడనని వివరించాడు."[6] తాను సేవ చేయువారి యొద్ద నుండి భౌతిక సహాయమును పొందుటకు పూర్తికాల సేవకునికి అధికారము ఉంది. ఈ విషయంలో అతనికి ఎలాంటి బలవంతము లేదు. తాను సహాయము తీసుకుంటే అది అతని సేవకు ఆటాంకము వుతుందని పౌలు భావిస్తే, అతడు దానిని తిరస్కరించవచ్చును.

## మంచి గృహ నిర్వహకునిగా ఉండుట (9:15-18)

**[15]నేనైతే వీటిలో దేనినైనను వినియోగించుకోనలేదు. మీరు నాయెడల యీ లాగున జరపవలెనని ఈ సంగతులు వ్రాయనులేదు. ఎవడైనను నా అతిశయమును నిరర్థకము చేయుట కంటె నాకు మరణమే మేలు. [16]నేను సువార్తను ప్రకటించున్నను నాకు అతిశయకారణము లేదు. సువార్తను ప్రకటింపవలసిన భారము నా మీద మోపబడియున్నది. అయ్యో, నేను సువార్తను ప్రకటింపకపోయిన యెడల నాకు శ్రమ. [17]ఇది నేనిష్టపడి చేసిన యెడల నాకు జీతము దొరుకును. ఇష్టపడక పోయినను గృహ నిర్వాహకత్వము అప్పగింపబడెను. [18]అట్లయితే నాకు జీతమేమి? నేను సువార్తను ప్రకటించునప్పుడు సువార్తయందు నాకున్న అధికారమును పూర్ణముగా వినియోగపరచుకొనకుండ సువార్తను ఉచితముగా ప్రకటించుటయే నా జీతము.**

కొరింథులోని ప్రత్యేక సంధర్భాలు మరియు ఆ సంఘములు తనకున్న సంబంధపు వెలుగులో తాను ఆ సంఘము నుండి "భౌతిక వస్తువులు" తీసుకోవడం తెలివైన పని కాదని పౌలు విమర్శించుకున్నాడు. ఎందుకు, అప్పుడు కొరింథీయుల ఆత్మీయ క్షేమమును యితరుల చేతుల్లోకి విడిచిపెట్టినాడా? ఈ నిర్ణయాన్ని వివరించడం బలవంతమైనట్లు పౌలు భావించాడు.

క్రీస్తు యొక్క ఏయితర నమ్మకమైన సేవకుని వలే, పౌలు పూర్తికాల సేవకునిగా సంఘములో తాను చేయు పనికి జీతము పొందే అధికారము (అది బలవంతము కాకుండా) పొందియున్నాడు (9:7). ఏది ఏమైనప్పటికీ ఒక క్రైస్తవ సేవకుని యిచ్చే పారితోషికం ఒక వడ్రంగివాడు లేదా ఒక సంఘుకార్యక్రమాలు చూసే వ్యక్తి పొందే జీతంతో సమానమైనది కాదు. ఒక సువార్తికుడు అవసరమైతే ఏదైనా ఒక పని చేసుకుని

తన్నుతాను పోషించుకొనవచ్చును. కాని దేవుని రాజ్యములో పనిని మాత్రం ఎప్పుడు విడిచిపెట్టకూడదు. తాను పొందే జీతమును బట్టి అతనిలోని ఆత్మల కొరకైన తృష్ణ మెత్తబడకూడదు మరియు తగ్గిపోకుడదు. ప్రభువు అతనికి గృహ నిర్వహకత్వమును అప్పగించినాడు.

నజరేయుడైన యేసు వైపు తిరుగుట ద్వారా, యేసు విడిచిపెట్టిన మాదిరి ప్రకారం సేవ చేయడానికి పౌలు తన్నుతాను అప్పగించుకున్నాడు (యోహాను 13:14, 15). ఇతరులు యేసుకు సహాయకరంగా తోడ్పడినట్లు (లూకా 8:3) యితరులు పౌలుకు సహాయానికి తోడ్పడినారు (2 కొరింథీ. 11:8, 9). కాని సేవ జీతము మీద జరిగేది కాదు. యేసు కొరకు అందరిని సంపాదించు నిమిత్తము పౌలు "అందరికి అన్ని విధముల వాడైనాడు" (1 కొరింథీ. 9:22). ఈ విధముగా క్రీస్తు కొరకు కొన్ని ఆత్మలు సంపాదించాడు. అన్యులకు అపొస్తలుడగుటయే అతనికి సరిపోయిన జీతము.

**వచనము 15.** కొరింథీయుల యొద్ద నుండి ఆర్థిక సహాయాన్ని తిరస్కరించడానికి గల కారణమును పౌలు స్పష్టం చేసాడు. అలా చేయడం "క్రీస్తు సువార్తకు అభ్యంతరం అవుతుందనుకున్నాడు" (9:12). అలా తిరస్కరించి యుండకపోతే కొరింథీయుల మధ్యలో కొందరు "డబ్బులు యిచ్చి చూడండి. అతడు తీసుకుంటాడో లేదో" అని ఎగతాళిగా మాట్లాడేవారు. వారు కొరింథులోని తాత్వికులను పరిశీలించారు. ఇతరుల వలే పౌలు సందేశము స్వయం సేవ కానందువలన ఈ విమర్శలు పౌలును తమ బోధలు విన్పించడానికి పట్టణానికి వచ్చిన సోఫిస్టుల వలే (sophists) వారికి చూపించాయి. తనకు వ్యతిరేకంగా వున్న అనుమానాలు మరియు ఆరోపణలు అపొస్తలునికి తెలుసు. తన మాటలలో కొరింథీయుల చమత్కారమును గమనించిన వారికి పౌలు తిరిగి ధీమాను చూపుతున్నాడు. "నేను" (ἐγώ, *egō*) అనేది అతని ప్రకటనలలో గట్టిగా చెప్పబడింది. **మీరు నాయెడల యీలాగున జరుపవలెనని ఈ సంగతులు వ్రాయనులేదు.**

కొరింథీయుల యొద్దనుండి డబ్బును తీసుకొనే అధికారమును వినియోగించుట కంటే **మరణమే మేలని** పౌలు చెప్పుచున్నాడు. కొరింథీయుల యొద్దనుండి డబ్బును తీసికొనుటకు నిరాకరించడం అంత ప్రాముఖ్యమైనదా? పౌలు గర్వము అతనిని ప్రక్కదారి పెట్టిస్తుందా? అతడు ఉపయోగించిన **నా అతిశయము** అనే పదము అనిశ్చతను జోడిస్తుంది. ఆధునిక భాషలోఅతిశయమును ఒకడు తన ఆస్థి, నైపుణ్యము మరియు ప్రభావము విషయములో గల గర్వము, దుర్భుద్ధి స్వభావముగా చెప్పవచ్చును. ఒకడు అతిశయిస్తున్నాడంటే తాను ఏదో ఒక విధానంలో అధికుడనన్న సంగతి యితరులు తెలిసికొనాలని అతడు ఆసిస్తున్నాడన్న మాట. అయితే "అతిశయము" అను ఆంగ్ల పదమునకు వ్యతిరేక పదములు గలవు. అయితే గ్రీకు పదము (καύχημα, *kauchēma*) నకు అవసరమైనవి లేవు. గ్రీకు పదమునకు విమోచన అంశాలు, స్వగౌరమునకు పోలియున్న ఏదో కొంత అర్థాన్నిచ్చేవి వున్నాయి. గొప్పలు చెప్పుకొనే వారు అప్పుడు ఇప్పుడు తిరస్కరించబడుచునే వుంటారు. కాని గ్రీకు ప్రసంగీకులు తమ సంపదను, ప్రజాసేవను నిలుపుకొనుట ద్వారా, పిత్రార్జిత ప్రదర్శన[7] ద్వారా, తమ అతిశయములో యుక్తిని అలాగే కలిగియుండుట ద్వారా ఎలా

గౌరవాన్ని సంపాదించుకొనవచ్చునో సూచించారు.

**ఎవడైనను నా అతిశయమును నిరర్థకము చేయుట కంటె** నాకు మరణమే మేలు అని పౌలు చెప్పినప్పుడు, అతని వ్యక్తిగత భావాలు మాత్రమే సమస్యకాదు. క్రీస్తు పనికి ఆటంకానికి దారితీసే ఏ పని చేయడం కంటే తాను మరణానికే ప్రాధాన్యత యిచ్చాడు (9:12). ప్రజలు సువార్తను అంగీకరించాలనే తన ఆశను ప్రయాణించే తాత్వికులతో పోల్చడం పౌలుకు బాధ కల్పించింది. ప్రజలు తన గురించి ఏమి అలోచిస్తున్నారో అది సిలువ సువార్తను వినుటకు మరియు దానికి లోబడుటకు వారి యిష్టముపై ప్రభావం చూపుతుందని అపొస్తలునికి తెలుసు.

**వచనము 16.** అపొస్తలుడు క్రీస్తును ప్రకటించుట వలన అతనికి అతిశయము కలిగే అవకాశము లేదు. **నేను సువార్తను ప్రకటించుచున్నాను** నాకు **అతిశయకారణము లేదు. సువార్తను ప్రకటింపవలసిన భారము నామీద మోపబడియున్నది.** సువార్తను ప్రకటించుట పౌలుకు "భారమై" యున్నందున ఏమి తీసుకోకుండ ప్రకటించడమే అతని అతిశయానకి గల ఏకైక అవకాశము. సహాయాన్ని నిరాకరించడము అన్నది అతని వ్యక్తిగత అవకాశము. అది అతనికి గౌరవానిస్తుంది. నగరంలో క్రైస్తవుల మధ్య ఘనతనిస్తుంది.

సువార్తయందు తన సహోదరులకున్న నమ్మకము వారి యందు తనకున్న నమ్మకముతో కలిసియుందని పౌలుకు తేలుసు. బోధించడము అవకాశము కాదు. అతిశయించడానికి అది కారణము కూడా కాదు. అయ్యో, **నేను సువార్తను ప్రకటింపక పోయిన యెడల నాకు శ్రమ** అని అన్నాడు. క్రీస్తు అతని పిలుచుట మరియు క్రీస్తు సంఘమునకు యిచ్చిన సేవా అతనిని ప్రకటించునట్లు బలవంతపెట్టినాయి. అయితే అతడు ఆరోపణలకు గురియగునట్లుగా డబ్బు తీసుకొనమని అది అతనిని బలవంత పెట్టలేదు.

**వచనములు 17, 18.** "అతిశయించుటకు" పౌలుకు గల కారణము మరియు **స్వచ్ఛందముగా** అతడు సువార్త ప్రకటించుట రెండూ సంబంధము కలిగివున్నవి. ఆర్థిక పరమైన పారితోషికం తీసుకోకుండ అతడు ప్రకటించుట వలన **నాకు జీతము కలదు** అని అతడు చెప్పగలిగినాడు. కొరింథులోని వక్ర విమర్శల ఎదుట స్వచ్ఛమైన ఆలోచనా ఆధారముతో నిలువదగినదే అతని జీతము. తాను ప్రకటించే వారికి తనపై నమ్మకం కలిగేలా డబ్బు తీసుకోకుండ తాను సంపాదించుకున్న ఆత్మ గౌరవమే ఆ జీతము. ఈ విషయంలో ఆ జీతము సిలువపై క్రీస్తు సంపాదించిన రక్షణతో ఏ సంబంధమూ లేదు. అది కొరింథీయులకు అతనికి మధ్యగల విషయమే.

పౌలు యొక్క కారణమును గూర్చిన సరియైన అవగాహన **ఇది** అను పదమునకు ముందున్న ఉద్దేశముపై ఆధారపడుతుంది. "ఇష్టపడి" చేసిన యెడల అని అతడు దేనిని గూర్చిమాట్లాడుచున్నాడు? "ఇష్టపడి" అను అనువాదపు మాట (ἑκών, *hekōn*) కేవలము యిక్కడ మరియు రోమా. 8:20లో క్రొత్త నిబంధనలో కన్పిస్తుంది. దీనికి వ్యతిరేకమైనది, **ఇష్టపడకపోయినను** (ἄκων, *akōn*) అనేది కూడా యిక్కడే ఉపయోగించబడింది. అపొస్తలుడు తన స్వంత యిష్టముతో ఏమి చేసాడు? అతడు క్రీస్తును ప్రకటించాడు. కాని అతని ప్రకటన కొరింథీయుల నుండి భౌతిక సహాయమును

నిరాకరించుటతో కలిసివుంది. ఇది 9:16లోని “భారము మోపబడియున్నది” అని తన ప్రకటన గూర్చిన చెప్పబడినది. అతడు క్రీస్తుకు ప్రేమతో తన్నుతాను అప్పగించుకున్నాడు గనుక అతడు సువార్తను వ్యాపింపజేసాడు. తల్లిదండ్రులు పిల్లవానికి సమకూరుస్తారు ఎందుకంటే తల్లిదండ్రుల ప్రేమ దేనిని ఆశించదు అలాగే పౌలు ప్రకటన ప్రేమచే బలవంతము చేయబడింది.

9:17, 18 యొక్క భావన వివరణలో కన్పిస్తుంది. “ఇది నేనిష్టపడి చేసినయెడల నాకు జీతము దొరకును, (ఇష్టపడకపోయినను) నేను జీతం కొరకు ఎదురుచూడవచ్చును. బదులుగా నేను బలవంతము పెట్టబడుచున్నాను. నాకు చేతనైనంత మట్టుకు క్రీస్తును ప్రేమించుచున్నాను. ఆయన ఆజ్ఞలకు లోబడుటము తప్ప నేనేమి చేయను. బోధించడం నా వృత్తియైతే నేను **జీతమును** [μισθός, *misthos*] ఆశింతును. అయితే నా జీతము సహజంగానే నా బోధలో వుంది.” కొరింథులో పౌలు పని, దానికి అతడు డబ్బును తీసుకోవడాన్ని నిరాకరించడంతో కలిపి, అతను క్రీస్తు యొక్క బానిస అనే భావంలో తన ఇష్టానికి వ్యతిరేకంగా ఉండేవాడు. అతడు తాను ప్రేమించిన యాజమానికి తన విధిచొప్పున శ్రమించాడు మరియు విధేయుడైనాడు. అతడు తన చేతులలో ఉంచబడే డబ్బుకు బదులుగా జీతం కొరకు చూస్తున్నాడు.

పౌలు జీతం, అతిశయము, ఒక్కటే ఎవ్వడు దానిని నిరర్ధకం చేయలేడు. తాను కొరింథులో ప్రకటించినంత కాలం తన “సొంత స్వేఛ్చా చిత్తం”పై (ἑκών, *hekōn*)[8] ఆధారపడినాడు. అది అతనికి **అప్పగించబడిన గృహనిర్వాహకత్వము.** అతని ప్రకటనకు మరియు కొరింథీయుల యొద్ద నుండి డబ్బు తీసికొనకపపోవడం అతని “గృహనిర్వాహకత్వం” యొక్క విశ్వసనీయతకు అవసరము. సేవ అనేది అతని స్వంత ప్రయత్నం వలన వచ్చింది కాదు. దేవుడాతనిని గృహనిర్వాకత్వము చేయమని ఆజ్ఞాపించాడు (4:1 చూడండి) కృప మరియు జీతము అను అంశములను సమన్వయించుట ఈ భాగములో వ్యాఖ్యాన కర్తలకున్న కష్టము. అయితే రాబోయే యుగములోని కృప మరియు జీతము లేదా శిక్ష అను పెద్ద అంశములు కొరింథీయుల మధ్యలో పౌలునకు వచ్చే జీతమునకు సంబంధించినవి కావు.

అతడు తన చర్చలో ఒక సర్క్యూట్ మార్గమున ప్రయాణించిన తరువాత, అపొస్తలుడు సమీప అంశము వద్దకు తిరిగి వచ్చాడు: ఒక గొప్పమేలు నిమిత్తము క్రైస్తవులు అధికారమును నిర్లక్ష్యము చేయుటను ఎంచుకొందురు. పౌలు యొక్క స్వంత ఉదాహరణ ఈ విషయాన్ని చెప్పింది. కొరింథులో అతని ప్రకటనకు జీతము తనకప్పగింపబడిన గృహనిర్వాహకత్వము యొక్క నెరవేర్పు అతని ఆత్మగౌరమై ఉంది. **ఏమి తీసుకొనకుండ** కొరింథీయులకు సువార్త అందించడం అతనికి అతిశయము. ఈ ప్రక్రియలో, తనకున్న **అధికారమును పూర్ణముగా వినియోగ పరచుకొన**లేదు. అతడు క్రైస్తవులను తమ జ్ఞానమును బట్టి అతిశయించవద్దని మరియొకసారి చెప్పాడు. కాని తమ అధికారాలను విడిచి తమ సహోదరుల పట్ల శ్రద్ధ కనపరాచాలని చెప్పాడు.

## అందరికి దాసుడు (9:19-23)

**[19]నేను అందరి విషయము స్వతంత్రుడనై యున్నను ఎక్కువ మందిని సంపాదించుకొనుటకై అందరికిని నన్ను నేనే దాసునిగా చేసుకొంటిని. [20]యూదులను సంపాదించుకొనుటకు యూదులకు యూదునివలె ఉంటిని. ధర్మశాస్త్రమునకు లోబడినవారిని సంపాదించుకొనుటకు నేను ధర్మశాస్త్రమునకు లోబడినవాడను కాకపోయినను, ధర్మశాస్త్రమునకు లోబడినవానివలె ఉంటిని. [21]దేవుని విషయమై ధర్మశాస్త్రము లేనివాడను కాను గాని క్రీస్తు విషయమై ధర్మశాస్త్రమునకు లోబడినవాడను. అయినను ధర్మశాస్త్రము లేనివారికి ధర్మశాస్త్రము లేనివాని వలె ఉంటిని. [22]బలహీనులను సంపాదించికొనుటకు బలహీనులకు బలహీనుడనైతిని. ఏ విధము చేతనైనను కొందరిని రక్షింపవలెనని అందరికి అన్ని విధముల వాడనైయున్నాను. [23]మరియు నేను సువార్తలో వారితో పాలివాడనగుటకై దాని కొరకే సమస్తమును చేయుచున్నాను.**

**వచనము 19.** తనను ఒక ఉదాహరణగా చెప్పకొని, పౌలు తన సేవను తలపోసుకుంటున్నాడు. ఒక వేళ అతడు విమర్శను ముందుగానే తెలిసికొన్నాడేమో లేక విమర్శ అంతకు ముందు ప్రారంభమైనదేమో. అపొస్తులుడు నియముపై నిలబడుట మరియు స్వేచ్ఛను నొక్కి చెప్పడం మధ్య ఒక వ్యత్యాసాన్ని చూపించాడు. నేరం మోపడంకంటే, సంఘము యొద్ద నుండి డబ్బు తీసుకోకుండా పౌలు కొరింథీలో ప్రసంగించాడు. అతడు తన అధికారము కొరకు వత్తిడి చేసినట్లయితే విశ్వాసములో బలహీనులైన కొందరు క్రీస్తుకు వెన్ను చూపియుండేవారే. పౌలు **అందరికి దాసుడుగా** ఉండాలని ఎంచుకున్నందు వలన గొప్ప స్వాతంత్ర్యమును ఉపయోగించు కొన్నాడు.

క్రీస్తు కొరకు **ఎక్కువమందిని** సంపాదించుకొనుటకై (ἵνα, *hina,* "so that") అపొస్తలుడు ఈ విషయములో ఒక బలహీన సహోదరుని కొరకు సర్దుబాటు చేసుకున్నాడు. అతడు ఎల్లప్పుడూ సర్దుబాటు మార్గమును ఎంచుకోలేదు. గలతీయులోని అన్యులైన క్రైస్తవులు యూదా విధానాన్ని అనుసరించాలనుకున్నప్పుడు "మరల దాస్యమను కాడిక్రింద చిక్కుకొనకుడి" (గలతీ. 5:1) అని పౌలు వారిని హెచ్చరించాడు. తాను (యూదుడైయుండి) నిర్ధిష్ట సంప్రదాయాలను ఆచరిస్తున్నప్పటికీ, ఈ విషయములో స్థిరముగా నిలబడినాడు (అపొ. 16:3; 18:18; 21:26 చూడుము). ఒక విధానము అన్నింటిలోను సరిపోదని అపొస్తలుని ప్రవర్తన గుర్తుచేస్తుంది. ఒక ప్రశ్న తలెత్తినపుడు, విశ్వాసులు తమ్మును తాము పరీక్షించుకోవాలి, బైబిలోని మాదిరిలతో తమ యిష్టాలను పరిశీలించుకోవాలి మరియు మంచి విశ్వాసముతో ప్రవర్తించాలి. ప్రభువు పట్ల ప్రేమ, ఆయనను మహిమపర్చాలనే తపన, మరియు నశించు వారిపట్ల ప్రేమ మనలను నడిపించే వెలుగై యుండాలి.

**వచనము 20.** యూదుడైన పౌలు యొక్క మనస్తత్వం, యూదునికి మరియు అన్యునికి మధ్యగల తారతమ్యమును వివేచిస్తుంది. అయినప్పటికీ, ఒక యూదుడుగా దేవుని యెదుట మంచిగా నిలబడలేకయున్నాడని ఆయన అర్థం చేసుకున్నాడు.

ధర్మశాస్త్రములోని ఓ ప్రాముఖ్య భాగము ఇశ్రాయేలీయులకు అన్య జనాంగములకు మధ్య తేడాను చూపిస్తుంది. కాని అది ఎల్లప్పుడూ నైతిక లేదా మత విషయాలకు సంబంధించినది కాదు. కొన్ని నియమాలు యూదా మతము కొరకు మానవ సంబంధ గుర్తులుగా వున్నాయి. ఒక యూదుడైనందుకు పౌలు సంతోషించాడు, గాని యూదా మార్గం ధర్మశాస్త్రములో ప్రత్యేకముగా చెప్పబడినప్పటికీ, మానవ జాతి అంతటి పట్ల అది దేవుని చిత్తమే అన్న భ్రమలో లేడు.

యూదా ఆచారాలపట్ల పౌలు పరిశీలన ఆవశ్యకం (expediency) క్రిందకు వస్తాయి. యూదుల మధ్య ప్రవేశం పొందడానికి అనుకూలతను బట్టి అతడు వారి ఆహారం భుజించాడు మరియు వారి ఆచారాలను మన్నించాడు. అప్పుడు, వారి ఆదరణతో వారికి క్రీస్తును గూర్చి ప్రకటించి రక్షణలోనికి నడిపించాడు. **ధర్మశాస్త్రమునకు లోనయినవారు అనగా యూదులే.** ధర్మశాస్త్రమునకు పాటించుట అనగా ఖచ్చితమైన ఆహార నియమును మరియు సున్నతిని ఆచరించుటయే. ధర్మశాస్త్రములోని జాతీయ నియమాలు పాటించుటలో తనకెలాంటి బాధ్యత లేదని పౌలు సూత్రప్రాయంగా సూచించాడు. అలాగే ఏ క్రైస్తవుడు ధర్మశాస్త్ర నియమాలకు బద్ధుడు కాడు.

అపొస్తులుడు తాను ధర్మశాస్త్రమునకు లోనై వున్నానని అంగీకరించడము సూచించునదేమనగా అప్పటికి ఇంకా 2 కొరింథీ. 3లో చెప్పబడిన సమస్యలు రాలేదు. పౌలు రెండవ కొరింథీయుల ప్రతికను వ్రాసే సమయానికి సంఘ సభ్యులు యితరుల మాటల ప్రభావంలో పడిపోయారు. మానవ హృదయాల మీద జీవముగల దేవుని చేత వ్రాయబడిన మాటలను, రాతి పలకుల మీద వ్రాయబడిన వాటినీ పోల్చాడు (2 కొరింథీ. 3:3). ఆత్మ చేత అనుగ్రహించబడిన జీవమునకు కారణమగు పరిచర్యకు మరియు మరణకారణమగు పరిచర్యకు మధ్యగల భేదమును చూపాడు (2 కొరింథీ. 3:7).

**వచనము 21.** 9:20లో వున్న "ధర్మశాస్త్రము" మోషేకు యివ్వబడిన ధర్మశాస్త్రమే. పౌలు అన్యులతో కలిసివున్నపుడు, ధర్మశాస్త్రమునకు సంబంధించిన కర్మకాండలు లెక్కచేయలేదు. కాని ఎన్నడు క్రీస్తులో వున్న వ్యక్తిగా నైతిక విషయాలను తొలగించుకున్నట్లుగాను, మానవ సంబంధ ఆటంకాలను తొలగించినట్లుగాను కన్పించలేదు. అన్యజనులతో ఉన్నప్పుడు క్రీస్తు కోసం ఆత్మలను సంపాదించుటకు ధర్మశాస్త్రములోని కర్మకాండలను విస్మరించుట పౌలు యొక్క ఉద్దేశం. యూదులతో ఆచారవ్యవరాలు జరిగించేటప్పుడు అదే ఉద్దేశముతో పౌలు చేసాడు.

**దేవుని విషయమై ధర్మశాస్త్రము లేని వాడను కాను గాని క్రీస్తు విషయమై ధర్మశాస్త్రమునకు లోబడినవాడను** అను మాటనుండి హెర్మన్ రిడ్డర్బాస్ (Herman Ridderbos) అనేక విషయాలను చెప్పాడు.[9] (1) క్రీస్తు సంఘ సభ్యులకు ధర్మశాస్త్రము ఇకపై ఒక అర్హత లేని చెల్లుబాటుగా ఉంది. యూదుల మరియు అన్యుల మధ్యగల తారతమ్యాలు పౌలు ప్రసంగముతో పొసగనిది. (2) క్రైస్తవులుకు మేలు కరమైన బోధలను ధర్మశాస్త్రము అనుగ్రహించెను. "ధర్మశాస్త్రము" అంటే క్రమముగా పౌలు రచనలలో కన్పించే మోషే ధర్మశాస్త్రము. (3) నేను క్రీస్తు విషయమైన ధర్మశాస్త్రమునకు ("the law of Christ") లోబడినవాడను అని పౌలు చెప్పుట ద్వారా ధర్మశాస్త్రము యొక్క ప్రాముఖ్యతను పౌలు గుర్తిస్తున్నాడు. ధర్మశాస్త్రములోని ఏ భాగము గుర్తింపు

కలిగివున్నాయి మరియు అందులో క్రొత్త నిబంధన క్రింద ఉన్నవారు లోబడియుండవలసిన అవసరంలేనివి ఏవి అనేవాటిని క్రీస్తు నిర్ణయించాడు.

క్రీస్తు నందుండుట అంటే ఆయన నియమము ("the law of Christ") క్రింద ఉండుంటే అని పౌలు వహించుకొన్నాడు. "ఒకని భారములనొకడు భరించి, ఈలాగున క్రీస్తు నియమమును ["the law of Christ"] పూర్తిగా నెరవేర్చుడి" (గలతీ. 6:2) అని విశ్వాసులకు చెప్పుచున్నాడు. క్రీస్తుకు లోబడుట అంటే నియమమునకు విధేయత చూపడమేనని పౌలు స్థిరపరుస్తున్నాడు. "నియమము" ("law") అను పదమును అతడు ద్వేషించుట లేదు. పౌలు "క్రీస్తు నియమానికి" నిర్దిష్టమైన విషయాలను ఎలా నిర్దేశించాడు? యేసు చెప్పిన మాటను సమకూర్చి వాటిని చూపించాడా? మోషే ధర్మశాస్త్రములోని కొన్ని విషయాలు క్రీస్తు నియమములో చుట్టుకొని వుంటుందని పౌలు చెప్పిన విషయాలు సూచిస్తున్నాయి. కాని మోషే ధర్మశాస్త్రము నుండి క్రీస్తు నియమమును వేరుచేసినప్పుడు మనము ఎలాంటి అభిలక్షణములను నేర్చుకొనుటకు ఉపయోగించాలి? అవసరమైన తేడాలను చూడడానికి పౌలు పరిశుద్ధత్మ నడిపింపు పై ఆధారపడినాడు. మోషే ధర్మశాస్త్రము, భూమిపై యేసు చేసిన బోధలు, పరిశుద్ధాత్మవలన అతని ప్రేరణ అనువాటిని అతను ఒక అద్వితీయమైన మార్గంలో కలిపినాడు. సర్వాధికారియైన ప్రభువు ఆత్మ ద్వారా తన అపొస్తలులకు బయలుపరిచినాడని పౌలు తన అంతరంగములో విశ్వాసమును కలిగియున్నాడు.

**వచనము 22. బలహీనములను సంపాదించుకొనుటకు బలహీనులకు బలహీనుడనైతిని** అని పౌలు చెప్పాడు. ఇతరులు క్రీస్తులో ఎదుగు నిమిత్తము, బలహీన సహోదరుని మనస్సాక్షిని తృప్తిపరుచుటకు తన ప్రవర్తనను అనుగుణంగా మార్చుకొనుటకు అపొస్తలుడు యిష్టపడినాడు - ప్రవర్తనలో ఏ తప్పిదము లేనంతవరకు. పౌలు సర్దుబాటు పరిమితితో కూడినది. Ben Witherington III ఇలా చెప్పాడు: "అతడు విగ్రహారాధికులకు విగ్రహారాధికుడిని, వ్యభిచారులకు వ్యబిచారి అయ్యాడని చెప్పలేదు."[10] అపొస్తలునికి వ్యక్తిగత అజెండా లేదు. వాదించుటకు గర్వము లేక స్థిరమైన ఆచారాలు లేవు. పాపములో నశించిన వారిని కనుగొని వారిని క్రీస్తు నొద్దకు మరియు రక్షణలోనికి నడిపించడమే అతని ఏకైక లక్ష్యము. **ఏ విధముచేతనైనను కొందరిని రక్షింపవలెనని** అతడు సాధ్యమైనంత వరకు యితరుల ఆచారాలను స్వీకరించాడు. తన ప్రవర్తనతో తన మాటలను చేర్చుతూ, "ఎవడును తన కొరకే కాదు, ఎదుటి వాని కొరకు మేలు చేయ చూచకొనవలెను" అని చెప్పగలడు (10:24).

**వచనము 23.** పౌలు తన ప్రయత్నాలన్నింటిలో ఒకే మనస్సు కలిగి వున్నాడు. **నేను సువార్త . . . కొరకే సమస్తమును చేయుచున్నాను** అని వ్రాసాడు. తన జీవితంలో ప్రతి పని క్రీస్తు రాజ్య అబివృద్ధి కొరకే. అతని బోధలు, ప్రసంగాలు నశించిన స్త్రీ పురుషులు కొరకే కాదు. అవి తన స్వంత జ్ఞానము, ఎదుగుదల కొరకు కూడా. నశించువారిని క్రీస్తు నొద్దకు నడిపించుటలో **పాలివాడనగుటకై** సమస్తమును చేయుచున్నాని అతడు చెప్పాడు. ﺍకొరకేﺍకు ముందు "దాని" అనే మాట వలన "దానికొరకే" (αὐτοῦ, *autou*) అనునది పౌలు ప్రకటించే సువార్త అదే. తాను చేసినదానిని చేయటలో, మరల సువార్త యొక్క ఆశీర్వాములలో అతడు పాలివాడగుచున్నాడు. "సువార్త అబివృద్ధిలో పౌలు

భాగస్వామని" చివరి క్రియ, కర్త కలిగిన వాక్య భాగం యొక్క అర్థమని P. T. O'Brien, చెప్పాడు. అతడు సువార్త యొక్క "పాలిభాగస్తుడు లేదా భాగస్వామి" అని చెబుతున్నాడు.[11]

## బహుమానము కొరకు ప్రయత్నించుట (9:24-27)

**[24]పందెపు రంగమందు పరుగెత్తు వారందరు పరుగెత్తుదురుగాని యొక్కడే బహుమానము పొందునని మీకు తెలియదా? అటువలె మీరు బహుమానము పొందునట్లుగా పరుగెత్తుడి, [25]మరియు పందెమందు పోరాడు ప్రతివాడు అన్ని విషయములయందు మితముగా ఉండును. వారు క్షయమగు కిరీటమును పొందుటకును, మనమైతే అక్షయమగు కిరీటమును పొందుటకును మితముగా ఉన్నాము. [26]కాబట్టి నేను గురి చూడని వానివలె పరుగెత్తు వాడను కాను. [27]గాలిని కొట్టినట్టు నేను పోట్లాడుట లేదుగాని ఒక వేళ ఇతరులకు ప్రకటించిన తరువాత నేనే భ్రష్ఠుడనై పోదునేమో అని నా శరీరమును నలగగొట్టి, దానిని లోపరచుకొనుచున్నాను.**

9:24 ప్రారంభములో, పందెపు భాషనుపయోగిస్తు పౌలు మరొక ఉదాహరణను చూపించుచున్నాడు. పరుగుపందెము మొదటి శాతాబ్దములో గ్రీకు రోమను ప్రపంచములో ప్రాచుర్యము పొందినది. ప్రాముఖ్యమైన నగరాలు కొంత కాల వ్యవధిలో క్రమముగా ఈ పందెములను పోషిస్తుంటాయి. కొన్ని సార్లు సంవత్సరానికి ఒక సారి జరుగుతాయి. పందెము విజేత నగరాలు పట్టణాలు సంచరిస్తూ పురస్కారాలు పొందుతారు. అధికారులు వారి గౌరవార్థము స్థూపాలు నిర్మిస్తారు. ప్రతి ఇంటిలో వారి పేర్లు మారు మ్రోగుతాయి. నేడు యువకులు మంచి మంచి ఆటగాళ్ళు కావాలని కలలు కంటున్నట్లుగా నాకు యువకులు ఆటగాడిగా ఘనత పొందాలని కోరుకుంటారు. ఔత్సుహితులైన వీక్షకులు అప్పుడు ఇప్పుడు సాహసకార్యాలను ప్రోత్సహిస్తునే యున్నారు.

గెలుపొందిన ఆటగాళ్ళు మొదటి శతాబ్దపు ప్రపంచమంతటా దృష్టిసారించబడుదురు. కాని క్రీడలకు గ్రీసు మాత్రమే యిల్లువంటిది. క్రీ.పూ. 6 మరియు 7 శతాబ్దాలలో గ్రీకు ఆర్థిక విస్తరణ మరియు సాంస్కృతిక ప్రాధాన్యత పెరుగుదలతో మొదటి ఒలింపియాడ్ను సాంప్రదాయ బద్ధంగా క్రీ.పూ. 776లో నిర్వహించారు. ప్రాచీన గ్రంథకర్తలు ఒలింపియ క్రీడలు జరిగిన సంఘటనలకు సంబంధించిన తేదిలను యిచ్చారు.

పౌలు కూడా ఇస్తామియ (Isthmia) మరియు ఎక్కడైనా సరే ఈ క్రీడలను చూచియుండవచ్చును. అతడు యితర చోట్ల కూడ ఆటలకు సంబంధించిన అలంకారిక పదము ఉపయోగించినాడు (గలతీ. 2:2b; 5:7; ఫిలిప్పీ. 2:16; 2 తిమోతి 4:7). పైతియాన్ (Pythian) ఆటలో గెలుపొందిన వారికి బహుమానము పాన్ హెలిన్క్ (pan-Hellenic) ఆటలో ఆకుల దండను, పొన్నచెట్టు ఆకులతో చేసిన దండను ఇస్తా (Isthmia) సమయంలో దేవదారు లేదా అడవి దినుసుల తోట కూరతో చేసిన దండను

వేస్తారు. వీరిలో ఎవ్వరికి బంగారు, వెండి, ఇత్తడి పతకాలు యివ్వరు. ప్రతి పోటిలో విజేత ఒక్కడే. మిగిలిన వారు ఓడినవారే. క్రైస్తవ జీవిత ముగింపును పౌలును దండను పొందడంతో పోల్చాడు (1 థెస్స. 2:19; బహుమానము పిలిప్పీ. 3:14; "కీరీటము").

ఆటలో గెలుపొందిన ఆటగాడికి యిచ్చు బహుమానమునకు వాడబడిన గ్రీకు పదము στέφανος (*stephanos*). అనువాదకులు తరచుగా దీనిని "కిరీటము" అను పదముగా అనువదించారు. కాని పౌలు క్రైస్తవ బహుమానమును రాజు ధరించే కిరీటముతో పోల్చలేదు. విజేతలకిచ్చే ఆకుల దండ త్వరగా వాడిపోతుంది. క్రీస్తు యిచ్చు విజయం పాపముపై విజయం. ఆది ఐశ్వర్యము కాదు అధికారము కాదు. కిరీటములు మరియు సేవ పదాలలో పరలోకపు ఆనందాన్ని ముందుగా తెలిపే పాటలు అలాంకారికి భాషను అపార్ధము చేసుకున్న పైనమును వివరిస్తున్నాయి. ఇక్కడ చెప్పబడిన పోలిక ఒక్కటే. అదేమనగా క్రైస్తవ సేవకు వ్యక్తిగత క్రమశిక్షణ మరియు పోరాటం కావాలి. అది నెమ్మదియైన జీవితం కాదు. క్రైస్తవ జీవన విధానమును గూర్చినదే పౌలు సందేశము. వ్యక్తిగత క్రమశిక్షణను పాటించాలని సహోదరులకు పౌలు పిలుపు నిచ్చాడు.

**వచనము 24.** 9:24ను అర్థం చేసుకోవడానికి పౌలు యొక్క గత తలంపుల ప్రవాహమును తెలిసికొనుట ప్రాముఖ్యము. కొరింథీయులు తమ అధికారాల గురించి వాదించే కంటే యితరుల ఆత్మీయ క్షేమము పట్ల అధిక శ్రద్ధ కలిగి ఉందని అపొస్తలుడు వాదించాడు (8:13). సంఘమును కట్టే తన మాదిరిని వారు అనుసరిచాలని అతడు కోరాడు. విగ్రహారాధనను గూర్చిన అతని చర్చ ప్రాధాన్యతల పరిశీలనకు నడిపించింది. అధికారాల ఉద్ఘాటన కంటే ఆత్మలను సంపాదించుట మరియు క్రీస్తు కొరకు నిలబెట్టడము చాలా ప్రాముఖ్యము. పౌలే స్వయముగా "అందరికి అన్నివిధముల వాడనైయున్నాను" (9:22) అని అన్నాడు. ప్రభువు కొరకు ప్రజలను సంపాదించు నిమిత్తమే ఈలాగున అయ్యాడు. క్రైస్తవ జీవితానికి అధికారాలను కోల్పోవడము మరియు ఇంద్రియ నిగ్రహం అవసరము. తరువాత విషయాలను ప్రదర్శించుటకు పౌలు తన దృష్టిని ఆటలపై మరల్చాడు.

ఏ పందెము పరుగుపందెము కంటె పురాతనమైనది కాదు. మనుష్యులు వరుసలో నిలబడి, సిగ్నల్ చేయగానే, గురి వైపు పరుగెత్తుదురు. మొదటిగా గురిని చేరువాడే విజేత. ఆధునిక ఒలింపిక్ క్రీడలో పరుగు పందెగాడికి వున్న ఘనత ఏ పోటిదారునికి ఉండదు. ఇతర పోటిలలో వ్యక్తిలు వస్తారు, వెళతారు. వ్యక్తితో వ్యక్తికి పోటి యొక్క మూర్తీ భవించిన ప్రతిరూపమే పరుగుపందెము. పౌలు వివరణతో పందెము తన పోటిదారులపై గెలుపొందిన వాని గురించి కూడా కాదు. పరుగు యొక్క విధానమును పౌలు చెప్పుచున్నాడు. **మీరు బహుమానము పొందునట్లుగా పరుగెత్తుడి** అని అపొస్తలుడు చెప్పాడు. విజయమాలను తాను ఒక్కడే పుష్పగుచ్ఛమును పొందున్నట్లుగా తన శక్తి అంతటితో క్రైస్తవుడు పరుగెత్తాలి.

**వచనము 25.** పౌలు బాగా ఎరిగిన ఆత్మ అనుగ్రహించు ఫలజాబితాలో "ఆశానిగ్రహము" (గలతీ. 5:22, 23), స్వయం గెలుపు ఉన్నాయి. ఒలింపియకు వచ్చే ఆటగాళ్ళు ఒక సంవత్సరము ముందు నుండే వ్యాయామం మరియు ఆహార నియామాలు పాటిస్తారు. పరుగుపందెములో విజేతగా వుండటము, క్రైస్తవునిగా

జీవించడం పిరికివానికి చేతకాదు. అపొస్తలుని వాదన తక్కువ నుండి గొప్పకు సాగింది. ఆటగాళ్ళు కోర్కెలను అణుచేసుకొని **క్షయమగు కిరీటమును** (φθαρτὸν στέφανον, *phtharton stephanon*; 1 కొరింథీ. 9:25). సంపాదించుకోవడం నిమిత్తం గొప్ప త్యాగాలను చేస్తారు. క్రైస్తవులు **అక్షయమగు** కిరీటమును గెలుచుకోవడానికి ఇంకెంత ఎక్కువగా శరీర కోర్కెలను అణచుకోవలసియుంది. గదా! తనలోని శక్తి అంతటిని కూడ గట్టుకొని ప్రయత్నించే ఆటగాడు ఒక్కడే పౌలు మనస్సులో ఉన్నాడు, కాని నిత్యజీవము కొరకు క్రైస్తవులు ఒకరితో నొకరు పోటిపడుతున్నారని అతడు చెప్పడం లేదు. గ్రీకులో జట్టు క్రీడలు తెలియదు. పరలోక రాజ్యము యొక్క జీవితము గురించి అయితే తమతో పాటు తోటి వారిని నిత్యజీవము లోనికి తీసుకురమ్మని క్రైస్తవులకు పిలుపు వుంది. శరీర అవయువములన్నియు కలిసి శరీర క్షేమము కొరకు పనిచేసే అలోచనను అపొస్తలుడు తరువాత చెప్పాడు (12:12).

**వచనము 26.** ఉద్దేశరహిత ప్రవర్తన క్రైస్తవ జీవితాన్ని నిర్వచించదు. చివరి గీతపై దృష్టిపెట్టే ఆటగాని వలె పౌలు తన జీవితాన్ని ఉద్దేశ పూర్వకంగా ముగింపు వైపుకు తీసుకువెళుతున్నట్లు తెలుసుకున్నాడు. యేసు ద్వారా దేవుని మహిమపరచడమే అతని జీవిత ఉద్దేశము. యేసువలె పౌలు విజయాన్ని ముందుగానే ఎదురు చూసాడు. అతడు ఆత్మలను సంపాదిస్తు వారిని పాపము నుండి విడుదల, క్షమాపణ వైపుకు నడిపిస్తున్నాడు. ఈ అధికారము ప్రభువు నుండి ఆత్మలను వేరు చేసినట్లయితే, ఈలా అర్ధరహితముగా హక్కుల కోసం పట్టుబట్టుటకు పౌలు సమయం కేటాయించలేదు.

పరుగు పందెము ఆటగాని నుండి అపొస్తలుడు బాక్సర్ (ముష్టి యుద్ధం) చేయువాని యొద్దకు ఆలోచనను మార్చుతున్నారు. **గాలిని కొట్టినట్లు నేను పోట్లాడుట లేదు** అని వ్రాయుచున్నాడు. గ్రీకు-రోమన్లతో ముష్టి యుద్ధం క్రూరమైనది. సరదాగా పరుగెత్తువాడు పరుగు పందెములో పరుగెత్తువాని మార్గమునకు చెందినవాడు కాదు. అలాగే ఓ సాధారణ ముష్టి యుద్ధం చేయువాడు ఒలింపిక్ ముష్టియుద్ధం చేయువానితో సమానుడు కాడు. క్రైస్తవ జీవితానికి ఉద్దేశము మరియు క్రమశిక్షణ కావాలి. అవి ఆశానిగ్రహము కలిగిన మంచి నిర్ణయాలు తీసుకొనే ఆటగాడిని తీర్చిదిద్దుతాయి.

**వచనము 27.** "శరీరసంబంధమైన సాధకము కొంచెము మట్టుకే ప్రయోజనకరముగును" (1 తిమోతి 4:8) అని పౌలు వ్రాసినపుడు. సన్యాసము అతని మనస్సులో వుంది అని నిస్సందేహంగా చెప్పవచ్చును. కొంత విలువను కలిగియుండుటకు శరీరమును కాదనుటను అపొస్తలుడు చేసారు. సన్యాసము వలన ఎలాంటి ఆత్మీయ ఆశీర్వాదములున్నాయో తెలియదు గాని పౌలు **నా శరీరమును నలగగొట్టి దానిని లోపరుచుచుకున్నాను** అని చెప్పినప్పుడు మనస్సులో ఎలాంటి బాధలు లేవు. అతడు కేవలం ఉద్దేశపూర్వక శరీర క్రమశిక్షణ జీవితాన్ని గురించి వ్రాసాడు. పరిశుద్ధ జీవితం జీవించడమనేది ఉద్దేశపూర్వక క్రమశిక్షణను ఉపయోగాన్నిస్తుందని అతడు చెప్పాడు. దాని ఉద్దేశమేమనగా, క్రైస్తవుని రక్షకుని మరియు రాజును ఘనపర్చే జీవితం.

అపొస్తలుడుగా నుండుట మరియు తన జీవిత కాలమును సువార్త ప్రకటించుట చివరకు తనకు విమోచనను హామీ ఇవ్వదని పౌలు గుర్తించాడు. తనకు తాను మరలా

పడిపోయే అవకాశముంది అంటారు. అతడు మరియు కొరింథీలోని క్రైస్తవులు తమ్ముతాను తాము క్రమశిక్షణలో వుంచుకొనవలసిన అవసరముందన్నాడు. ఎందుకనగా పాపము నుండి విమోచింపబడిన ఒకడు మరల క్రీస్తు నుండి తప్పిపోయి **అయ్యోగ్యుడగు** అవకాశముంది. ప్రజలు కొన్ని సార్లు విశ్వాసవిషయమై ఓడ బద్దలై పోయినవారివలె చెడియున్నారు అని అంటారు (1 తిమోతి 1:19, 20). "అయోగ్యుడు" అను గ్రీకు పదము ἀδόκιμος, (*adokimos*) వీక్షింపబడి ఒకడు తప్పిపోయాడు అని వివరింస్తుంది. విదరింగ్టన్ (Witherington) ఖచ్చితంగా చెప్పాడు, "క్రీస్తు నియమమును పాటించకపపోతే తాన శ్రోతలు కిరీటమును పొందకుండ తప్పిపోయే అవకాశముందని పౌలు ఆలోచించడం స్పష్టంగా తెలస్తుంది."[12]

## అన్వయము

### స్వాతంత్ర్యమును వదులుకొనే హక్కు

సాధారణంగా, ఒక వ్యక్తి స్వాతంత్ర్యమును అభ్యాసం చేయడానికి హక్కుల కోసం పట్టుబట్టును. అమెరికా-ఆఫ్రో అమెరికన్ పౌరులు మరియు మహిళలు ఓటు వేసే హక్కును పొందినపుడు వారు ఓటు వేసారు. కొద్దిమంది మాత్రమే పోరాడుటకు మరియు ఆ హక్కును వారికి లభించునట్లు కొద్దిమందే మరణించుటకు సిద్ధపడ్డారు. ఒకడు ఆచరించని హక్కు యొక్క విలువ ఏమిటి? అయినప్పటికీ, పౌలు తాను ఉపయోగించుకొనని స్వాతంత్ర్యము కొరకు తీవ్రంగా వాదించినాడు. ఒక క్రైస్తవుడు సున్నతి పొందాటానికి లేదా పొందకపోవడానికి స్వాతంత్ర్యము కలిగివున్నాడని చెప్పాడు (గలతీ. 5:6). కాని సున్నతి పొందనందు వలన క్రీస్తును ప్రకటించడానికి ద్వారములు మూయబడుచున్నందున పౌలు తిమోతికి సున్నతి చేయించాడు (అపొ. 16:3). ఆర్థిక సహాయాన్ని పొందడానికి గల హక్కును గూర్చి అపొస్తలుడు చెప్పుకున్నాడు (1 కొరింథీ. 9:14; గలతీ. 6:6). కాని కొరింథీ సంఘము నుండి భౌతిక సహాయమును తీసుకొనుటకు నిరాకరించాడు (1 కొరింథీ. 9:12). పౌలు తాను ఉపయోగించుకొనుటకు యిష్టపడని హక్కును గూర్చి గట్టిగా మాట్లాడినాడు.

8 మరియు 9 అధ్యాయములో పౌలు చర్చా సారాంశము విగ్రహాలకు అర్పించిన మాంసమును తిను విషయములో తమకు గల స్వాతంత్ర్యము విషయంలో కొరింథీ సహోదరులు పట్టుపట్టడమే. విగ్రహాలకర్పించ బడినప్పటికి సంతలో కొన్న మాంసం అపవిత్రము కాదని పౌలు చెప్పాడు (10:25). ఏదిఏమైనప్పటికి అబద్ధ దేవుడిని స్తుతిస్తు ఆచారాలలో భాగంగా దహించబడే మాంసము పాపమేనని గట్టిగా చెప్పాడు (10:21 చూడుము). ఏ విశ్వాసము లేదా జ్ఞానము విగ్రహారాధనగా కన్పించే అలాంటి పనులనుండి మార్చలేదు. పౌలు యింకొక వ్యతిరేక విషయాన్ని చూపుతున్నారు. ఒక క్రైస్తవుడు విగ్రహాల బల్ల యొద్ద భోజనం చేసే యితరులతో ఉండుట లేక ఒక వేళ క్రైస్తవుడు విగ్రహారాధన విగ్రహాలయమందు తినే సమయంలో ఒక బలహీన క్రైస్తవుని పాపము చేయునట్లు ప్రోత్సహిస్తుంది (8:9). ఒక బలమైన క్రైస్తవుడు బలహీనుని కొరకు

తన స్వాతంత్ర్యమును విడిచిపెట్టుటకు యిష్టపడాలి.

నేడు క్రైస్తవులు యిలాంటి సందిగ్ధతలలోనే వున్నారు. ఒక బలహీన సహోదరుని మనస్సాక్షి నిమిత్తము ఒకడు తన స్వాతంత్ర్యమును ఎప్పుడు వదులుకోవాలి మరియు యితరుల సంప్రదాయాలకు బద్ధుడగుటను ఎప్పుడు నిరాకరించాలి? అది పరిస్థితులు మీద ఆదారపడి వుంటుందని బైబిలు సమాధానము చెబుతుంది. యేసు శిష్యులు చేతులు శుభ్రం చేసుకొనకుండ తిన్నారు. పరిసయ్యులను భాదింపకుండునట్లు మానవ కట్టడలైన చేతులు కడుగుకొనుట వంటివి చేయాలని వారు బలవంతపెట్టబడలేదు (మత్తయి 15:2; మార్కు 7:5). మనలో ప్రతి ఒక్కరు అనుదినము ఎదుర్కొనే మనస్సాక్షి ప్రకారము జీవంచడం కష్టమవుతుంది. అయితే కొన్ని విషయాలలో తోటి క్రైస్తవుడు బైబిలును వివరించే విధానంలో నిజాయితిని కనపరచినాడని తెలుసుకొన్నప్పుడు, మన సహోదరులకు బాధ కలిగించేకంటే వారి కొరకు మనము కొన్ని హక్కులను విడిచిపెట్టడమే.

## వివాహము ఘనమైనది

పెండ్లి చేసుకొనక పోవడం (asceticism) అనేది చాలా అసాధారణమైనది. ఇది అసమానత విధానాలలో శాఖలలో పెరుగుతూ వస్తుంది. బ్రహ్మచార్యము సన్యాసమునకు ఒక రూపము. బైబిలు ఆధారము లేకుండా కొందరు బ్రహ్మచార్యము కంటే వైవాహిక జీవితము ద్వారా గడిపే లైంగిక సంబంధము తక్కువ పవిత్రత గలవి అంటూ వాదిస్తున్నారు. ఒక క్రైస్తవుడు ఆత్మీయాభివృద్ధి కొరకు ఆహారాన్ని తీసుకోకుండ ఎలా ఉపవాసముంటున్నాడో అలాగే లైంగిక సంబంధాన్ని పెట్టుకోకుండా ఉంటే అది ఆత్మీయ ఎదుగుదలకు దారితీస్తుంది అని ఆ వాదన అంటుంది. చాలా సంవత్సరాలుగా రోమన్ కథోలిక్కులు వారి యాజకులు బ్రహ్మచార్యమును అవలంబించినారు. దానికి విరుద్దంగా హెబ్రీ గ్రంథకర్త యిలా వ్రాసాడు, "వివాహము అన్ని విషయాలలో ఘనమైనది గాను పానుపు నిష్కళంకమైనదిగాను ఉండవలెను" (హెబ్రీ. 13:4). వివాహమును నిషేదించు వారిని పౌలు విశ్వాసము నిషేదించు వారితో ఉంచాడు (1 తిమోతి 4:1-3). దానితో పాటు 1 కొరింథీ. 9:5లో యిలా వ్రాసాడు, "తక్కిన అపొస్తలులవలెను, ప్రభువుయొక్క సహోదరులవలెను, కేఫావలెను విశ్వాసురాలైన భార్యను వెంటబెట్టుకొని తిరుగుటకు మాకు అధికారములేదా?" వైవాహిక జీవితము కంటే బ్రహ్మ చర్య జీవితం ఉన్నతమైనదని చేప్పేవారిని బైబిలు సమర్ధించదు.

## పనివాడు తన జీతమును సంపాదించుకొనును

ఒక బోధకుడు ఆర్థికపరమైన సత్సంబంధాలకు సంబంధం లేని కారణాల వలన స్థానిక సంఘముతో పనిచేయడానికి ఇబ్బందికరమైన స్థితిలో తనను తాను కనుగొంటాడు. అయినా అతని కుటుంబాన్ని పోషించుకొనుటకు సంఘము నుండి ఆర్థిక సహాయము అవసరము. దేవుని రాజ్యములో పనివారులకు ఆర్థిక సహాయం అవసరం అనే బోధ సమృద్ధిగా వున్నది. "నూర్చెడియెద్దు మూతికి చిక్కము వేయకూడదు"

(ద్వితీ. 25:4) అన్న మోషే మాటలను, అపొస్తలుడు లేదా పెద్ద ఎవరైన ఆత్మల కొరకు ప్రయాసపడే వారు ఆర్థిక సహాయము పొందవచ్చునని పౌలు ఉదాహరించినాడు. సువార్తికులు లేదా దేవుని రాజ్యము కొరకు పనిచేసేవారికి పౌలు యొక్క వాదన వర్తిస్తుంది (1 కొరింథీ. 9:9; 1 తిమోతి 5:18). 1 తిమోతి 5:8లో, యేసు తన పండ్రెండు మందిని పంపుతూ చెప్పిన పరిమితి ఆజ్ఞను ప్రస్తావించినాడు. అదేమనగా, "పనివాడు తన జీతమునకు పాత్రుడు" (మత్తయి 10:10 చూడుము). అపొస్తలుడు గలతీయలకు వ్రాస్తూ వాక్యోపదేశము పొందువాడు ఉపదేశించువానికి మంచి పదార్థములన్నిటిలోను భాగమియ్యవలెను అని చెప్పాడు (గలతీ. 6:6). ఫిలిప్పీయులు చేసిన సహాయానికి పౌలు మెచ్చుకొంటూ ఆ సంఘమునకు అభినందనలు తెలియజేశాడు (ఫిలిప్పీ. 4:15; 2 కొరింథీ. 11:9 చూడుము).

బోధకులకు భౌతిక సహాయాన్ని అందించే దృష్టాంతములు లేఖనములో సమృద్ధిగా ఉన్నాయి. కాని వివరణలు సహాయాన్నిచ్చే అవకాశములపై ఆధారపడి ఉంటాయి. సంఘములో పనిచేసే వారు కూలికి పని చేసే వారికి సాదృశ్యము కాదు. డబ్బుకు పనిచేసే సువార్త బోధకుడు యేసు చెప్పిన కాపరి మరియు జీతము (యోహాను 10:11, 12) యొక్క దృష్టాంతములో చూపిన భిన్నత్వం మన మనస్సుకు తోస్తుంది. దేవుని రాజ్యంలో ప్రతి పూర్తికాల సేవకుడు తన ఆత్మను అన్వేషించాల్సిన అవసరం ఉంది. క్రీస్తు బోధకు తన జీవితాన్ని అర్పించుకున్న వ్యక్తి ఎక్కువ డబ్బును లేదా సౌకర్యాలను ఆశిస్తే అతడు ప్రభువు పనికి యోగ్యుడు కాడు. అదే సమయంలో తన కుటుంబ అవసరాలు తీర్చుకోవడానికి సరిపోయినంత డబ్బులు కావాలని తన అధికారాన్ని ఉపయోగించి అడుగుటలో తప్పేమి లేదు.

సువార్త ప్రచారానికి తమ సమయాన్ని శక్తిని సమర్పించుకొన్న వారికి సరియైన విధముగా/మించిగా చూడటము సంఘము యొక్క బాధ్యత. పౌలు దీనిని స్పష్టము చేసాడు, "ఆలాగున సువార్త ప్రచురించువారు సువార్తవలన జీవింపవలెనని ప్రభువునియమించియున్నాడు" (1 కొరింథీ. 9:14). "మంచి ఏర్పాటు" అనగా ఏమిటంటే ప్రతి సంఘము తీసుకొనే నిర్ణయము. సాధారణముగా సువార్తికుని ఒక సంఘములో అధిక జీతము లేదా చాలా తక్కువ జీతము ఉండకూడదు. సువార్తికుని శక్తి, సహజసామర్థ్యాలు, శిక్షణ, స్థిరత్వము, ఉదాహరణ మరియు జ్ఞానము ఇవన్ని అతనికి ఎంత ఇవ్వాలి అనేది నిర్ణయించడానికి అవసరమవుతాయి.

ఒకసారి క్రీస్తును ఆయన సంఘమును పూర్తికాల సామర్థ్యముతో సేవ చేయాటానికి అంగీకరిస్తే ఈ పని చేయడానికి ఈ దురాశ తనలో నశించిపోతుందని మనము హామి యివ్వలేము. కొన్ని శోధనలు వచ్చి అతని మేలుకొల్పి అతని హృదయములో దురాశలు పుట్టించవచ్చును. దాని వల్ల విశ్వాసము కొరవడుతుంది. దురాశ దేవుని పట్ల ప్రేమను దొంగిలించి సంతృప్తి నివ్వని వాటిపై ప్రేమను కల్పిస్తుంది.

## లేఖనాల యొక్క అలంకారిక ఉపయోగము

9:8, 9లోని పౌలు చర్య తెలియజేయునేదమనగా ప్రేరేపించబడిన అపొస్తలుడిగా

పాత నిబంధనలోని భాగమును తీసుకొని దానికి అలంకారిక అర్థానిచ్చే అధికారం అతనికున్నది. ఏదియేమైనా, బైబిలులోని ఒక భాగమును సమయ సందర్భం లేకుండా అన్వయించుట ఆమోదయోగ్యమైనదా? మనము దానిని యిలా ముగించవచ్చు: నేడు లేఖనాల యొక్క అలంకార ఉపయోగం వ్యాఖ్యాతల అభిప్రాయాలకు గురైంది. బైబిలు వ్రాసిన రచయితలు ఉపయోగించిన లేఖన అలంకారములకంటే ఎక్కువుగా ఉండకూడదు అనే విషయాన్ని ఇది తీర్మానించింది.

---

సూచనలు

[1]David E. Garland, *1 Corinthians,* Baker Exegetical Commentary on the New Testament (Grand Rapids, Mich.: Baker Academic, 2003), 405. [2]అపోస్టల్ (ἀπόστολος, *apostolos*)ను 2 కొరింథీ. 8:23లో "దూతలు," ఫిలిప్పీ. 2:25లో "దూత" అని అనువదించబడినది. [3]John Painter, *Just James: The Brother of Jesus in History and Tradition,* 2nd ed. (Columbia, S.C.: University of South Carolina Press, 2004), 159–81. [4]గ్రీకు-రోమన్ ఆధారాలు కష్టము లేదా శ్రమ సార్వత్రికంగా తృణీకరించబడింది కాదని చెబుతాయి. తమ యజమానులను బాగా సేవించే కూలివాళ్ళను ధనవంతులు సహజంగా పొగడతారు అని చెప్పడం లేదు (Robert M. Grant, *Early Christianity and Society* [London: Collins, 1977], 66–95.) [5]గ్రీకు-రోమాను ప్రపంచంలో యాజకుల సంక్షిప్త సమాచారం Everett Ferguson, *Backgrounds of Early Christianity* (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1987), 141–43. [6]Garland, 415. [7]Rudolf Bultmann, "καυχάομαι," in *Theological Dictionary of the New Testament*, ed. Gerhard Kittel, trans. Geoffrey W. Bromiley (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1965), 3:645–54. [8]Walter Bauer, *A Greek-English Lexicon of the New Testament and Other Early Christian Literature*, 3rd ed., rev. and ed. Frederick William Danker (Chicago: University of Chicago Press, 2000), 313. [9]Herman Ridderbos, *Paul: An Outline of His Theology*, trans. John Richard DeWitt (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1975), 284-86. [10]Ben Witherington III, *Conflict and Community in Corinth: A Socio-Rhetorical Commentary on 1 and 2 Corinthians* (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1995), 213.

[11]P. T. O'Brien, *Gospel and Mission in the Writings of Paul: An Exegetical and Theological Analysis* (Grand Rapids, Mich.: Baker Books, 1995), 96. [12]Witherington, 214.